జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 27 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఆడపిల్లల్లా ఏడవవద్దు

## గాజులు తొడుక్కున్నావా అనడం మానుకోవాలి

- శాసనసభలో విద్యార్థుల మాక్ అసెంబ్లీ.. ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు
- మహిళలను కించపరిచేలా విమర్శలు చేయడం తగదన్న సీఎం చంద్రబాబు
- సోషల్ మీడియాలో మహిళల వ్యక్తిత్వ హననాన్ని అరికట్టాలని పిలుపు
- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి



**అమరావతి**

సమాజంలో మహిళలను కించపరిచేలా, వారి వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సాగుతున్న ధోరణులకు అడ్డుకట్ట పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో హద్దులు లేకుండా కొందరు మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని, ఈ దుష్ప్రచారాన్ని ధైర్యంగా ఎదుర్కొనే శక్తి నేటి ఆడపిల్లలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఆడపిల్లల్లా ఏడవద్దు', 'గాజులు తొడుక్కున్నావా' వంటి అవమానకరమైన మాటలను సమాజం నుంచి పూర్తిగా తొలగించాలని ఆయన హితవు పలికారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ పాఠశాల శాసనసభ' (మాక్ - మిగతా3లో



ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు

# రామ్ లాల్‌తో మంత్రి నారా లోకేశ్

- ఉండవల్లి నివాసంలో జరిగిన సమావేశం
- ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ భేటీ
- దేశవ్యాప్త కార్యక్రమాలను వివరించిన రామ్ లాల్
- సమావేశంలో పాల్గొన్న పలువురు మంత్రులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అఖిల భారతీయ సంపర్క్ ప్రముఖ్ రామ్ లాల్ తో సమావేశమయ్యారు. బుధవారం ఉండవల్లిలోని లోకేశ్ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఇది పూర్తిగా మర్యాదపూర్వక సమావేశమని మంత్రి లోకేశ్ స్వయంగా వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ చేపడుతున్న కార్యక్రమాలు, సంస్థ విశిష్టత గురించి రామ్ లాల్ - మిగతా3లో



## రూ.19,919 కోట్ల విలువైన నాలుగు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం..

- ఎలక్ట్రికల్ వాహనాలు, రక్షణ రంగానికి కీలకంగా పరిగణించే రూ.7,280 కోట్ల అరుదైన రేర్ ఎర్త్ పర్మనెంట్ మ్యాగ్నెట్ మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ సైతం ఉన్నది.
- పూణే మెట్రో పొడిగింపునకు రూ.9,858 కోట్లు
- దేవభూమి ద్వారక (ఓఖా)-కనాలస్ రైల్వే లైన్ డబ్లింగ్ కోసం రూ.1,457 కోట్లు,
- చైనా ఎగుమతి నియంత్రణలను కఠినతరం చేసిన నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం



## ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం..

- నేను వాకింగ్‌కు వెళ్లి ఇబ్బందిపడ్డాను
- ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- మంగళవారం గంటసేపు వాకింగ్‌కు వెళ్లినట్లు చెప్పిన సీజేఐ
- శ్వాస సంబంధిత సమస్యలు ఎదురయ్యాయని వెల్లడి
- వర్చువల్ మోడ్ విచారణకు అనుమతించాలని సీనియర్ న్యాయవాది విజ్ఞప్తి
- బార్ అసోసియేషన్ అంగీకరిస్తే ఆ దిశగా చర్యలు తీసుకుంటామన్న సీజేఐ

# వైసీపీ నేతల బూతులు, బుద్ధులు మారడం లేదు

- డిప్యూటీ సీఎం సీఎం పవన్ కల్యాణ్
- ప్రజాస్వామ్య బద్ధంగా విమర్శించండి.. సరిదిద్దుకుంటాం
- తీరు మారకపోతే పవన్ కల్యాణ్‌లో గట్టిదనం చూస్తారు
- తమ పార్టీలో ఎవరు తప్పు చేసినా తాను క్షమించను
- గ్రామ సమస్యలపై నిలదీయండి



**అమలాపురం**

కూటమి ప్రభుత్వానికి 15 ఏళ్ల సమయం ఇవ్వాలని ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. కొబ్బరిచెట్టును పెద్దకొడుకుగా ఎలా భావిస్తారో.. అలాగే కూటమి ప్రభుత్వాన్ని భావించాలని ప్రజలను ఆయన కోరారు. బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని శివ కోడులో పల్లె పండుగ 2.0 పేరిట బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఈ రోజుకి వైసీపీ నేతలు బూతులు, బుద్ధులు మారడం లేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా విమర్శించండి.. సరిదిద్దుకుంటామంటూ వైసీపీ నేతలకు పవన్ కల్యాణ సూచించారు. సోషల్ మీడియా వేదికగా వైసీపీ నేతలు చేస్తున్న కామెంట్స్ గమనిస్తున్నామన్నారు. తీరు మారకపోతే పవన్ కల్యాణ్‌లో గట్టిదనం చూస్తారంటూ వైసీపీ నేతలను హెచ్చరించారు. - మిగతా3లో

## ఎస్ఐఆర్‌ను ఆపలేం, కానీ..

- పలు రాష్ట్రాల్లో ప్రక్రియ కొనసాగుతున్నందున నిలుపుదల చేయలేం
- పిటిషన్లపై విచారణ కొనసాగుతుంది
- "అవసరమని తేలితే ఎన్నికల సంఘాన్ని తేదీ పొడిగించమని ఆదేశించవచ్చు.
- డిసెంబర్ 1వ తేదీలోపు కౌంటర్ దాఖలు చేయాలి
- కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలను సుప్రీం

## మొరాయించిన గూగుల్ మీట్.. వేలాది యూజర్లకు అవస్థలు

- దేశవ్యాప్తంగా నిలిచిపోయిన గూగుల్ మీట్ సేవలు
- మీటింగ్‌లలో చేరలేక వేలాది మంది యూజర్ల ఇబ్బందులు
- 502 ఎర్రర్, సర్వర్ కనెక్షన్ సమస్యలతో అవస్థలు
- సమస్య ఉన్నట్లు అంగీకరించిన గూగుల్





# శబరిమలలో మళ్లీ పెరిగిన రద్దీ

- అయ్యప్ప స్వామి దర్శనానికి 4-5 గంటల సమయం
- శబరిమల సన్నిధానంలో ఇసుకేస్తే రాలనంతగా అయ్యప్ప భక్తులు
- తొలి నాలుగు రోజుల్లో రికార్డు స్థాయిలో భక్తులు దర్శనానికి తరలివచ్చారు
- వారం రోజుల్లో ఆరున్నర లక్షల మంది అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు

# నెంబర్ 1గా ఉన్న ఏపీ ఈ పరిస్థితికి దిగజారింది

- "వ్యవసాయమే దండగ అని చంద్రబాబు నమ్ముతున్నారు
- అన్నదాత సుఖీభవ కింద రూ.40 వేలు ఇస్తామని.. రూ.10 వేలు కూడా ఇవ్వడం లేదు
- ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌ను విద్యుత్ ఆదా పేరిట మూసివేయడంపై వైఎస్ జగన్ ఆగ్రహం
- నెంబర్ వన్‌లో ఉన్న రాష్ట్రం ఈ పరిస్థితికి ఎందుకు దిగజారింది?
- కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదు



**వైఎస్సార్**

ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని.. కూటమి పాలనలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని.. అరటి పంట రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పులివెందుల బ్రహ్మణపల్లిలో అరటి తోటలను పరిశీలించిన ఆయన.. రైతుల నుంచి పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. "మా హయాంలో అరటి పంట టన్ను రూ.30 వేలకు పలికింది. 3 లక్షల టన్నుల పంటను ఎక్స్‌పోర్ట్ చేశాం(కరోనా టైంలోనూ పంట ఉత్పత్తితో లాభాలతో మీసం మెలేశామని కొందరు రైతులు చెప్పడం గమనార్హం). అరటి ఎక్స్‌పోర్ట్ కోసం అనంతపురం-ఢిల్లీ, తాడిపత్రి-ముంబైకి రైళ్లు నడిపాం. కేంద్రం నుంచి అవార్డులు తీసుకున్నాం. కానీ, ఇప్పుడు ఆ ఊసే లేదు. టన్ను రూ.2 వేలకు కూడా కొనేవాడు లేడు. పంట చెట్టు మీదే మాగిపోతోంది. నెంబర్ వన్‌లో ఉన్న రాష్ట్రం ఈ పరిస్థితికి ఎందుకు దిగజారింది?.. కూటమి ప్రభుత్వానికి రైతులపై ప్రేమ లేదు. ఈ 17 నెలల కాలంలో 16 విపత్తులొచ్చాయి. కానీ, రైతులకు కనీస సాయం కూడా అందలేదు. గతంలో మా హయాంలో సీజన్ ముగిసేలోపు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటిదాకా ఇన్‌పుట్ సబ్సిడీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది అని ఆవేదన వ్యక్తం - మిగతా3లో

## జాతీయ రాజ్యాంగ దినోత్సవం



**నవంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** 2025 సందర్భంగా మండల స్థాయిలో మరియు నియోజకవర్గ స్థాయిలో ఎస్సే రైటింగ్ ఎలక్యూషన్ మరియు క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించి నియోజకవర్గస్థాయి నుండి ముగ్గురు చిన్నారులని ఎంపిక చేయడం జరిగింది. వారిలో ఒకరిని అమరావతిలోని రాష్ట్ర అసెంబ్లీ దగ్గర జరిగిన మాక్ అసెంబ్లీ నందు పాల్గొనుటక పంపుట జరిగింది. మిగిలిన ఇద్దరు చిన్నారులని గౌరవ జాయింట్ కలెక్టర్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శ్రీ ఎం వెంకటేశ్వర్లు వారిచే ప్రశంసా పత్రము మరియు మెడల్ తోటి సత్కరించడం జరిగింది .వారికి రాజ్యాంగ విలువల పైన రాజ్యాంగ ఆవశ్యకత పైన రాజ్యాంగంలో పొందుపరిచిన వివిధ అంశాల పైన ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు మొదలైన అనే అంశాలపై అవగాహన కల్పించడం జరిగినది

## ఘనంగా 76 వ భారత రాజ్యాంగ దినోత్సవం



**డోన్ ప్రజాజ్యోతి** భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక పట్టణం నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ ఆయన మాట్లాడుతూ రాజదేశాల్లోకెల్లా మన భారతదేశ రాజ్యాంగం చాలా అత్యుత్తమైనదని, భారత రాజ్యాంగం పటిష్టంగా ఉండడం వల్ల మనదేశంలో అంతర్ యుద్ధాలు కానీ రాజకీయ అస్తిత్వం గానీ, సైనిక పాలన కానీ ఇతర దేశాల మాదిరి ఎప్పుడు జరగలేదు.ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలిగారు. బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్ కల్పిస్తూ వారిని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అవకాశాలు కల్పిస్తూ భారత రాజ్యాంగం లిఖించబడినది. ఈ కార్యక్రమంలో ఏఈ నాగరాజు, ఎమ్మార్పీస్ నాయకులు నాగన్న, హుస్సేనప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**మర్రిపాడు, నవంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్లో బుధవారం నాడు మేర యువ భారత్ ఆధ్వర్యంలో భారతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, సెట్నెల్ మేనేజర్ శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఆ తరువాత సభను ఉద్దేశించి



మాట్లాడిన జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ, “భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద, సమగ్ర, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించే రాజ్యాంగం. మన దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక హక్కులను అందించింది. డా. బి.ఆర్. అంబేద్కర్ దూరదృష్టి వల్లే మన ప్రజాస్వామ్యం బలపడింది” అని అన్నారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, “మౌలిక హక్కులు తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, మౌలిక కర్తవ్యాలు పాటించడం కూడా అంతే అవసరం. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి. విద్యతో పాటు శిస్తు, నైతికత, దేశభక్తి ప్రతి విద్యార్థిలో ఉండాలి” అని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు మేర యువ భారత్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చెయ్యాలి




**రాయచోటి నవంబర్ 26 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్మిక సంఘాలన్నిటిని కలుపుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమం రాష్ట్ర ఆదేశాల ప్రకారం ఈరోజు చేయడం జరుగుతా ఉంది ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోర్టు రద్దు చేయాలని అదే విధంగా రైతులకు మోటర్లకు స్మార్ట్ మీటర్లు విధానాన్ని రద్దు చేసుకోవాలని రైతులు కరువుతో ఒక వైపున మరియు ఒక వైపున అకాలవరసాలతో నష్టపోయిన రైతులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకొని రైతులకు ఇచ్చినటువంటి క్రాప్ లోన్లు రద్దు చేయాలని చేసిన వెంటనే వారికి మళ్ళీ బ్యాంకుల్లో క్రాప్ లోన్లు మంజూరు చేసి రైతులకు ఇవ్వాలని రవి సీజన్ కు ఉపయోగపడే విత్తనాలు మరి మందులు 90%తో సబ్సిడీ మందూరు చేసి వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటిసి కార్యదర్శి సాంబశివ వ్యవసాయ కార్మిక కార్యదర్శి కిష్టప్ప సిఐటిసి కార్యదర్శి రామానుజులు రైతు సంఘం నాయకులు హరినాథ్ నాయుడు అంజాద్ అలీ ఖాన్ షబ్బీర్ భాష నవీన్ కుమార్ రెడ్డి మరి కొంతమంది ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## జనసేన కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు టి సి వరుణ్ తో సమావేశమైన నియోజకవర్గ జనసేన ఇన్చార్జులు.




**కళ్యాణదుర్గం : నవంబర్ 26 ( ప్రజా జ్యోతి).** ఈరోజు అనంతపురం జిల్లా జనసేన కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ తో అనంతపురం జిల్లాలోని 7 నియోజకవర్గాలకు సంబంధించిన జనసేన ఇన్చార్జులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సమావేశంలో త్వరలో ఏర్పాటు చేయబోయే నూతన కమిటీలు గురించి,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి, త్వరలో చేపట్టబోయే క్రియాశీలక సభ్యత్వాల గురించి జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ నియోజకవర్గ ఇన్చార్జులతో చర్చించడం జరిగింది.

## రాజ్యాంగాన్ని పరిరక్షించటమే ప్రజా సంకల్ప వేదిక ధ్యేయం

**దేశంలో, రాష్ట్రంలో రాజ్యాంగం అమలుపరిచే విధానం సక్రమంగా అమలు జరగాలి**


**భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ప్రజా సంకల్ప వేదిక ఘన నివాళులు**



**అన్నమయ్య జిల్లా నవంబర్ 26 ప్రజా జ్యోతి** రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ప్రజా సంకల్ప వేదిక ప్రధాన ధ్యేయమని ప్రజా సంకల్ప వేదిక, రాష్ట్ర మీడియా జర్నలిజం వైస్ ప్రెసిడెంట్ జరిపిటి జెరిపిటి వీరాంజనేయులు అన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా ప్రజా వేదిక మీడియా ద్వారా భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంకల్ప వేదిక వ్యవస్థాపకులు గౌరవ మదిరే రంగసాయిరెడ్డి మరియు ప్రజా సంకల్ప వేదిక సభ్యత్వం కలిగిన సభ్యులు భారతదేశంలో రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో రాజ్యాంగం సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపించారు. కార్పొరేటు చేతుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పావులుగా మారాయి అన్నారు. దేశంలో రాష్ట్రంలో భారత రాజ్యాంగ పాలన కంటే కార్పొరేట్ రాజ్యాంగమే అమలవుతుందని ఆరోపించారు. సామాన్యుడికి న్యాయం జరగాలన్నారు. ధనవంతుడు, అధికారం ఈ దేశంలో రాష్ట్రంలో పెత్తనం సాగుతోంది అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం అమలు మాత్రం ఆమడ ఆగిపోయింది అన్నది వాస్తవం. కొంతమంది స్వార్థపరులు రాజకీయ ప్రయోజనాల కోసం అంబేద్కర్ గారి విగ్రహాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, భావ ప్రకటన, విశ్వాసము, ధర్మము, స్వేచ్ఛ, అంతస్తు, హోదా తదితర వాటిలో సమానత్వం చేకూర్చాల్సిన పాలనలో అవేవీ కానరావడం లేదన్నారు. సర్వసత్తాక స్వామివాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నిర్మించుకునేందుకు రాజ్యాంగాన్ని మనకు మనముగా సమర్పించుకున్న ఈరోజు ఘనమైనదన్నారు. అయితే రాజ్యాంగం అమలులో కొంతమంది తూట్లు పొడుస్తూ పేదలకు సామాన్యులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. సంపద కొందరి చేతుల్లో బంధి కావటంతో దేశంలో పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్నాడు అన్నారు. భారతదేశం ఎప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశం గానే ఉందన్నారు. ప్రజల్లో అసమానతలు తొలగించి రాజ్యాంగ పరిరక్షణకు ప్రజా సంకల్ప వేదిక పూర్తిస్థాయిలో పోరాటం చేస్తోందని స్పష్టం చేశారు. అటువంటి పోరాటం చేస్తూ అనతి కాలంలో ప్రజాధరణ పొందిన ప్రజా నాయకుడు హైకోర్టు సీనియర్ న్యాయవాదైనా ప్రజా సంకల్ప వేదిక వ్యవస్థాపకులు మదిరే రంగసాయిరెడ్డి గారి వెంట ప్రజలందరూ నడవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అంబేద్కర్ ఆశయాన్ని సాధిద్దాం అని తెలియజేశారు

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోండి

**తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చిన - చిన్న సింగనపల్లె తెదేపా నాయకులు...**



**దువ్వూరు, నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం చిన్నసింగన పల్లె రెవిన్యూ గ్రామంలో ఆక్రమణకు గురైనటువంటి ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకొని సరైన లబ్ధిదారులుకు ఇవ్వాలని చిన్న సింగనపల్లె గ్రామానికి చెందిన తెదేపా నాయకులు నారుపల్లె రామలక్ష్మి రెడ్డి మరియు ఆవుల చిన్న సంజీవరెడ్డి కలిసి బుధవారం దువ్వూరు తహసీల్దార్ వారి కార్యాలయంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి వినతి పత్రం అందించారు.

## రాయచోటి బంగ్లా సర్కిల్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం యువకుడికి ఆరు రోజుల జైలు శిక్ష




**రాయచోటి నవంబర్ 26 ప్రజా జ్యోతి** రాయచోటి టౌన్‌లో నవంబర్ 22, 2025 మధ్యాహ్నం బంగ్లా సర్కిల్ వద్ద ముదిరిన కళ్యాణ్ అనే వ్యక్తి ఆర్టీసీ బస్సులను ఆపి డ్రైవర్లపై దురుసుగా ప్రవర్తించిన ఘటన చోటుచేసుకుంది. ఈ దాడి కారణంగా అక్కడ ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం ఏర్పడింది. సమాచారం అందుకున్న రాయచోటి పోలీసులు కళ్యాణ్ పై కేసు నమోదు చేసి, కోర్టు రాయచోటి, ఇన్‌చార్జి స్పెషల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జడ్జి తేజస్విని మేడం ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం కోర్టు ముదిరిన కళ్యాణ్‌కు ఆరు రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది.

## గుడిబండ మండలంలో టీడీపీ బూత్ బలపేతానికి సమీక్షా సమావేశం

**గుడిబండ,( ప్రజా జ్యోతి)** గుడిబండ, నవంబర్ 26: మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపేతానికి భాగంగా గుడిబండ మండలంలో బూత్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో జరిగింది.మండల అబ్జర్వర్ అశ్వత్ నారాయణరెడ్డి మాట్లాడుతూ, “ప్రతి బూత్‌లో తెలుగుదేశం పార్టీకి మెజారిటీ సాధించేలా కార్యాచరణ రూపొందించాలి. స్థానిక సమస్యలను గుర్తించి అధిష్టానానికి నివేదించేందుకు బూత్ స్థాయి నేతలు చురుకుగా వ్యవహరించాలి” అని తెలిపారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, లాయర్ శివకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ చిత్రశేఖర్, పురుషోత్తం, వరప్రసాద్, డీలర్ జనార్ధన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బూత్ యూనిట్ ఇంచార్జులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ పట్ల తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి ఈ సమావేశం దిశానిర్దేశకంగా నిలుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు .

## ఎస్ ఆర్ ఆర్. సి వి ఆర్ కాలేజీలో రైట్ ఛాయిస్ అడ్వాన్స్‌డ్ హెల్త్ కేర్ అవగాహన సదస్సు



**విజయవాడ నవంబర్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి** విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు రైట్ ఛాయిస్ అడ్వాన్స్‌డ్ హెల్త్ కేర్ గ్రూప్ ఆఫ్ క్లినిక్స్ ఆధ్వర్యంలో మాచవరంలోని ఎస్ఆర్ఆర్. సివిఆర్ కాలేజీలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. స్ట్రాంగ్ లైఫ్ టు వుమెన్ అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆరోగ్య శ్రద్ధను పెంపొందించే దిశగా సాగింది. ఈ అవగాహన కార్యక్రమంలో డా. ప్రకాష్, డా. ప్రవీన్, డా. యూనిస్ కిరణ్ పాల్గొని తమ తమ వైద్య శాఖలకు సంబంధించిన కీలక సూచనలు అందించారు. దంతాలు, కంటి సమస్యలు, చర్మవ్యాధులు, జుట్టు సంరక్షణ, ఫిజియోథెరపీ, పెడాలజీ వంటి విభాగాలపై విద్యార్థులు ప్రత్యక్ష మార్గదర్శకత్వంతో పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకున్నారు. క్యాంప్‌ను ప్రిన్సిపల్ డా. కె. భోగ్యా లక్ష్మి, వుమెన్స్ ఎంపవర్‌మెంట్ సెక్రటరీ అరీమా సందర్శించి కార్యక్రమాన్ని అభినందించారు. జి ఏ ఎస్ విభాగం విద్యార్థులు ఈ అవకాశాన్ని విస్తృతంగా వినియోగించుకున్నారు.

## చిగతుర్పిలో ఉలువల పంపిణీ కార్యక్రమం



**గుడిబండ, నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** గుడిబండ మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో ఈరోజు ఉదయం రైతులకు ఉలువల విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వీరనరేష్ పాల్గొని అర్హులైన రైతులకు ఉచితంగా విత్తనాలు అందజేశాడు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ం “ఉలువలు తక్కువ నీటి అవసరంతో పెరిగే పంట. ఇది ఆరోగ్యానికి మేలు చేసే పోషకాహారంగా ప్రసిద్ధి. రైతులు ఈ విత్తనాలను సకాలంలో విత్తి మంచి దిగుబడులు సాధించగలరు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విత్తనాల పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించాడు.కార్యక్రమంలో గ్రామ రైతు సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ చిన్న స్థాయి శిక్షణా శిబిరం నిర్వహించారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకంతో స్వాగతించారు. రైతులు ప్రభుత్వ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు .చిగతుర్పి గ్రామపంచాయతీలో నిర్వహించిన ఉలువల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భోజరాజు పాల్గొన్నాడు.

## మందలపల్లిలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల అవగాహన ర్యాలీ




**గుడిబండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 26:** గుడిబండ:మండల పరిది లోని మందలపల్లి గ్రామంలో బుధవారం గుడిబండ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు, ప్రజల్లో చలికాలం, వర్షాకాలం వంటి సీజన్లలో వ్యాప్తి చెందే వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.అనంతరం ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతంలో శ్రమదానం నిర్వహించి, చెత్తాచెదారం, కంప చెట్లను తొలగించారు. గ్రామ శుభ్రతకు తమ వంతు కృషిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివశంకర్, అధ్యాపకులు రాందాస్ నాయక్, మురళీకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా భావం గ్రామస్థుల ప్రశంసలు పొందింది.

# మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు లో మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కొర్రపాడు రోడ్డులోని ఎస్ కే ఎస్ సి డిగ్రీ కాలేజీలో భారత రాజ్యాంగ పరిరక్షణ - మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్, సీనియర్ న్యాయవాది దాదా హయాత్, విరసం మహిళ నాయకురాలు వరలక్ష్మి, పాల్గొన్నారు. సభ రాజ్యాంగ పీఠిక పఠనం తో పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష ప్రారంభించారు. అనంతరం ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఎంపీజే ను పరిచయం చేస్తూ రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశాలను విద్యార్థుల కు వివరించారు. జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర వహించినటువంటి మేధావుల పేర్లతో సహా రాజ్యాంగ నిర్మాణానికి పట్టిన కాలం రాజ్యాంగానికి రచించడానికి ఎన్ని దేశాలకు వెళ్ళవలసి వచ్చింది అనే అంశాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. న్యాయవాది దాదా హయాత్ ప్రాథమిక విధుల గురించి మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లల ను కార్మికులుగా పెట్టుకోకూడదు వారికి విద్య అందించవలెను అని అన్నారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆరు ప్రాథమిక హక్కుల గురించి తెలియజేస్తూ 1) సమానత్వపు హక్కు 2) స్వేచ్ఛ స్వాతంత్ర్యపు హక్కు 3) దోపిడిని నివారించే హక్కు 4) మత స్వాతంత్ర్యపు హక్కు 5) విద్యా సాంస్కృతిక హక్కు 6) రాజ్యాంగ పరిరక్షణ హక్కులు గురించి వివరించారు, విరసం నాయకురాలు వరలక్ష్మి న్యాయ వ్యవస్థ గురించి మాట్లాడుతూ ప్రభుత్వాలు చట్టసభలలో ఏ విధంగా ఉండాలి న్యాయమూర్తులు, రాష్ట్రపతి, గవర్నర్, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, రాజ్యాంగానికి లోబడి ఏ విధంగా ఉండాలో వివరించారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలతొక్కుతున్నారు, కావున రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత భారతదేశ పౌరులందరి పై ఉంది. ప్రజలందరికీ సరైన న్యాయం దొరకాలి మరియు ఏదైతే హక్కులు ఉన్నాయో ప్రజలకు ఆ హక్కులు వారికి సమానంగా దొరకాలి అగ్రవర్ణాలకు ఒక నాయ్యం సామాన్యులకు ఒక నాయ్యం దొరుకుతుంది అలా కాక ఎప్పుడైతే దేశంలో పౌరులందరికీ సమానంగా న్యాయం దొరికినప్పుడే ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగలరు అన్నారు, ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర వహించినటువంటి మేధావుల గురించి,అప్పటి సభల గురించి వివరించారు. కాలేజ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకంలో చేర్పిస్తే విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం పై అవగాహన పెంచుకొనేందుకు విద్యార్థులకు దోహత పడతాయని సందర్భానుసారం రాజ్యాంగం లో సవరణలు కూడా జరుగుతూ ఉండాలి అని అన్నారు. చివర్లో కాలేజీ లెక్చరర్ సభలో అందరితోనూ రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ముక్తార్, ఫర్హాన్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పత్తి సాగులో అధిక సాంద్రత పద్ధతితో అధిక లాభాలు ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె రాఘవేంద్ర చౌదరి




**ఎమ్మిగనూరునవంబర్ 26(ప్రజా జ్యోత):** బోడబండ గ్రామంలో కృషి విజ్ఞాన్ కేంద్రం, బనవాసి నిర్వహణలో పత్తి పంటలో అధిక సాంద్రత పద్ధతి పై క్షేత్ర దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో 38 మంది రైతులు పాల్గొన్నారు.-971 హైబ్రిడ్ పై నిర్వహించిన ప్రదర్శనలో 5 మీా ప్రాంతంలో తీసుకున్న అంచనాల ప్రకారం ఎకరాకు సుమారు 15 క్వింటాళ్ల దాకా దిగుబడి లభించే అవకాశమున్నట్లు గుర్తించారు. ప్రతి మొక్కపై సగటున 39 బోల్స్ నమోదయ్యాయి.కృషి విజ్ఞాన్ కేంద్రం బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, గత సంవత్సరం సంప్రదాయ పద్ధతిలో పత్తి సాగు చేసిన రైతులకు తక్కువ దిగుబడులు వచ్చినప్పటికీ, ఈ సంవత్సరం అధిక సాంద్రత పద్ధతి అమలుచేయడంతో బోల్స్ సంఖ్య ఎక్కువై మంచి దిగుబడులు వస్తున్నాయని తెలిపారు. ఈ పద్ధతితో వ్యయాలు తగ్గి, రైతులకు ఎక్కువ లాభాలు లభిస్తాయని తెలిపారు.రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, తక్కువ ఖర్చుతో అధిక లాభం అందించే సాంకేతికాలు, పంట కోత తర్వాత పంట అవశేషాల వినియోగంపై కూడా సూచనలు అందించారు. ఈ పద్ధతిని అమలులోకి తీసుకువచ్చిన కృషి విజ్ఞాన కేంద్రం బనవాసికి, జాతీయ పత్తి పరిశోధనా సంస్థ, నాగపూర్ బృందానికి మరియు కార్యక్రమ నిర్వాహకులకు రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. యువ వృత్తి నిపుణులు మరియు వివిధ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం అమలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.

### పంచ సూత్రాల అమలుతో రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యం
### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి, నవంబర్ 26 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలోని పంచ సూత్రాల అమలుతో రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో పంచ సూత్రాల అమలు మరియు అవగాహన కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. సంబేపల్లి మండలం మోటకట్ల మరియు రాయచోటి మండలం ఇందుకూరు పల్లి లలో జరుగుతున్న పంచ సూత్రాల అవగాహన కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని ఈ కార్యక్రమంలో పంచ సూత్రాలపై అవగాహన, పాడి పశువుల పెంపకం ఎరువుల వాడకాన్ని తగ్గించడం తృణధాన్యాల వైపు రైతులను మళ్ళించడం పై రైతులందరికీ అవగాహన కల్పిస్తున్నారు అన్నారు. రైతులతో మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు మరియు సిబ్బంది అమలు చేస్తున్నారా లేదా రుణ ధాన్యాలు పశువుల పెంపకం ఎరువుల వినియోగాన్ని తగ్గించడం పై అవగాహన కల్పిస్తున్నారా లేదా వంటి పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రశ్నలకు స్పందించిన రైతులు తమకు పశువులు అందించగలిగితే తమకు ఉపయోగకరంగా ఉంటుందని తెలపగా దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నా.. మీకోసం వారోత్సవాలు




**అనంతపురం, నవంబర్ 26 :(ప్రజాజ్యోతి ప్రతినిధి)** - వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతన్నా.. మీకోసం వారోత్సవాలను గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో, పామిడి మండలం కాలాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. అందులో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు, పాడి రైతులకు అండగా నిలవడం, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా కార్యక్రమాలు అమలు చేయడం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతుల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలియజేశామన్నారు. అనంతరం పామిడి మండలం పొగలూరు గ్రామంలో లవనూరు హరిప్రసాద్ రెడ్డి క్షేత్రంలో వేరుశనగ పంట యొక్క సిసి ప్రయోగానికి జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర అధికారులు హాజరయ్యారు.

# విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించండి








### ఆవిష్కరణల రూపకర్తలుగా విద్యార్థులను తీర్చిదిద్దండి
### జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం

**రాయచోటి నవంబర్ 26 ప్రజా జ్యోతి** విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందింపజేసి ఆవిష్కరణల రూపకర్తలుగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం అటల్ పాఠశాలల ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమైన ఆటలు టింకరింగ్ పాఠశాలల మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని నైపుణ్యాలను పెంపొందింప చేయడానికి ఉద్దేశించి ఆటల్ టింకరింగ్ ల్యాబ్ లను స్థాపించారని అన్నారు. ఈ ప్రయోగశాలలోని పరికరాలను సక్రమంగా ఉపయోగిస్తే విద్యార్థులలో నైపుణ్య అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తద్వారా విద్యార్థులు విభిన్న ఆలోచనలను కలిగి ఉండి నూతన ఆవిష్కరణలను రూపొందిస్తారని అన్నారు. రాష్ట్ర సమగ్ర శిక్ష సహకారంతో అన్నమయ్య జిల్లాలోని 24 ప్రభుత్వ యాజమాన్య అటల్ టింకరింగ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఇన్చార్జి టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి వారి చేతనే ప్రాజెక్టులను రూపొందింప చేస్తారని అన్నారు. తర్వాత ఉపాధ్యాయులు ప్రయోగశాలలో విద్యార్థులతో ప్రాజెక్టులు రూపొందింప చేస్తారని ఆయన తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, జిల్లా రిసోర్స్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, సర్ఫుద్దీన్, హేమంత్, వెంకటేశ్వర్లు,మనోహర్, అజయ్, సాయి,అటల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇన్చార్జి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ గృహాలకు ఉచితంగా విద్యుత్ సోలార్ ఏర్పాటు ఏఈ జి శ్రీనివాసరావు



**తాళ్లపూడి, నవంబర్ 26 ,ప్రజాజ్యోతి న్యూస్** విద్యుత్ శాఖ ఏఈ జి శ్రీనివాస్ మరియు సిబ్బందితో కలిసి తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో 200 యూనిట్లు లోపు విద్యుత్ ను వినియోగించే ఎస్సీ ఎస్టీలకు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద వారి ఇంటి పైకప్పు (డాబా) పై ఉచితంగా ప్రభుత్వం సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేస్తుందని దాని ద్వారా ఉచితంగా కరెంటు ని పొందవచ్చునని అలాగే ప్రభుత్వమే సోలార్ ను ఏర్పాటు చేసుకున్న వారికి నెలకు 200 రూపాయలు చెప్పున బ్యాంక్ ఖాతా లోకి జమ చేయబడతాయని లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి ఈ పథకం గురించి అవగాహన కల్పించి వినియోగదారుల వద్ద నుండి అంగీకార పత్రము మరియు వాటికి కావలసిన వివరములను సేకరించారు


# విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఘనంగా ‘ రాజ్యాంగ దినోత్సవ సంబరాలు ’

### - సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం.




**నవంబర్ 26.నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి :** రాజ్యాంగ దినోత్సవం నాడు మనం ఈ గొప్ప దేశంలోని పౌరులుగా మన విధులను నెరవేరుస్తామన్న మన ప్రతిజ్ఞను పునరుద్ఘాటించాలని విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నెల్లూరు క్షేత్ర కార్యాలయం మరియు నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ సహకారంతో బుధవారం నిర్వహించిన ‘ రాజ్యాంగ దినోత్సవ’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తి అమలు ద్వారా మనం అభివృద్ధి చెందిన, సాధికారత కలిగిన భారత్ నిర్మాణానికి అర్థవంతమైన సహకారం అందించగలమని ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు అన్నారు. యువతను ప్రేరేపించేందుకు ప్రతి నవంబర్ 26న కళాశాలల్లో 18 ఏళ్లు నిండేవారిని ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం నింపి మరియు భారత రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచి మెరుగైన భారతదేశాన్ని నిర్మించడంలో యువతను భాగస్వామ్యులు చేయాలని తెలిపారు. నెల్లూరు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతినిధి పి.హరికృష్ణ మాట్లాడుతూ , ముంబైలోని ఇందు మిల్స్ కాంపౌండ్స్‌లో అంబేద్కర్ స్మారక చిహ్నానికి పునాది రాయి వేస్తున్నప్పుడు, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవం గా భారత ప్రజలందరూ జరుపుకోవాలని ప్రకటన చేశారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తుచేసుకోవడం, రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషిని గౌరవించడం కోసం ‘సంవిధాన్ దివస్’ పాటిస్తున్నామని తెలిపారు. భారత ప్రజలకు ప్రజాస్వామ్య విలువలు, ప్రాథమిక హక్కులు, దేశం యొక్క పాలనా విధానం వంటి వాటిపై మరింత అవగాహన కల్పించాలన్నారు. ?యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు , బోధన మరియు బోధినేతర సిబ్బంది రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన మరియు వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు , తర్వాత విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కే సునీత, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జి హరికృష్ణ, డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఏ మహేంద్ర రెడ్డి డాక్టర్ పి చెంచు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం ఎమ్మెల్యే బీవీ




**ఏమ్మిగనూరు నవంబర్ 26 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మండలం మసీదపురం గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ప్రథమ చికిత్స కేంద్రం మరియు సచివాలయంతో పాటు రైతు సేవ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, అధికారులు, రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆరోగ్యాధికారి డాక్టర్ నాగరాజు భగత్ సింగ్ నగర్ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 26** జిల్లాలో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడం, గ్రామీణపట్టణ ప్రాంతాల్లో టీకాల అందుబాటు మరియు అమలను దగ్గరుండి పర్యవేక్షించడం లక్ష్యంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు గారు ఈ రోజు భగత్ సింగ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మామిళ్లపల్లి1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉపకేంద్రాన్ని సందర్శించారు. సందర్శనలో భాగంగా అక్కడ నిర్వహిస్తున్న వ్యాధినిరోధక టీకాల శిబిరం పనితీరును ఆయన సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా టీకాల కోసం అవసరమైన ఐస్ ప్యాక్స్ సక్రమంగా కండిషన్ చేయబడినాయా టీకా నిల్వ పరిస్థితులు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా? అన్ని రకాల టీకాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయా?ఆ రోజు ఎన్ని లబ్ధిదారులకు టీకాలు అందించారు? అనే అంశాలను వివరంగా పరిశీలించారు. టీకాల సరఫరా అంతరాయం, నిల్వ సదుపాయాల లోపం వంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆయన సూచించారు. అంతేకాక, టీకాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహననమ్మకం పెంచే దిశగా ఆరోగ్య సిబ్బంది మరింత చురుకుగా పనిచేయాలని డాక్టర్ నాగరాజు ఆదేశించారు. తల్లిశిశు ఆరోగ్య పరిరక్షణలో టీకాల పాత్రను ప్రజలకు స్పష్టంగా వివరించడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. తరువాత, చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర, సమాజ ఆరోగ్య అధికారి మునిరెడ్డి గారితో కలిసి చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో నిర్మాణంలో ఉన్న భగత్ సింగ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, అవసరమైన మౌలిక వసతులు, భవిష్యత్తులో అందించాల్సిన వైద్య సేవలపై అక్కడే సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు జనార్దన్, రాఘవేంద్ర, మహబూబ్ బాషా, మరియు భగత్ సింగ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సహాయకుడు నాగరాజు పాల్గొన్నారు

# ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలను కాపాడాలి

– ప్రజా విద్యార్థి సంఘాలు

**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కాజీపేట మండలంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడిన సిపిఐ ఏంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య. భారత రాజ్యాంగం లెక్కించబడి ఆమోదించబడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 సంవత్సరములో అడుగు పెట్టిన సందర్భంగా రాజ్యాంగం యొక్క విలువలను కాపాడాలని ఈ సందర్భంగా అన్నారు. భారతదేశంలో ఉన్న విభిన్న మతాలు విభిన్న కులాలు విభిన్న ప్రాంతాలకు ప్రజల యొక్క సుపరిపాలన కోసం భారత రాజ్యాంగం 1949వ సంవత్సరము లెక్కించబడి 1950 సంవత్సరంలో ఆమోదించబడినది అయితే నేటికీ కూడా పాలకులు రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి ఏకపక్ష నిర్ణయాలతో ఎప్పటికప్పుడు చీకటి జీవోలను అమలుపరిచి సంపన్నులకు మాత్రమే రాజ్యాంగం ఉపయోగపడేటట్లు పరిపాలన కొనసాగుతున్నదని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు నిజముగా భారత ప్రజాస్వామ్యం పట్ల భారత రాజ్యాంగం పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా భారత రాజ్యాంగంలో ఉన్న అన్ని షెడ్యూల్స్ ను అన్ని ఆర్టికల్ను సకాలంలో అమలు చేసి సమ సమానత్వాన్ని నెలకొల్పవలసిన అవసరం ఉందని అన్నారు. పూర్తిస్థాయిలో భారత రాజ్యాంగ అమలు పరిచే పరిస్థితి లో సమాజంలో ఆర్థిక అసమానతలు ఉండవని తెలియజేశారు. దురదృష్టవశాత్తు ఎవరైతే బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా చట్టాలు చేసే దాంట్లో భాగస్వాములు అవుతున్నారో తిరిగి వారు అంబేద్కర్ కి పూలమాలలు వేసి రాజ్యాంగం కాపాడాలి. పాలక పక్షాలు సంపూర్ణంగా భారత దేశ ప్రజల యొక్క ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో బలపడే విధముగా రాజ్యాంగం అమలు పరచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంవి రమణ లతో పాటు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్, ప్రసాద్, లు పాల్గొన్నారు.




# దివ్యాంగ చిన్నారులకు ఉచిత ఉపకరణాల శిబిరం

**డోన్ ప్రజా జ్యోతి** డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలకు చెందిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత సహాయ ఉపకరణాలను అందించేందుకు సమగ్ర శిక్ష నంద్యాల జిల్లా విద్యాశాఖ మరియు సంయుక్త ఆధ్వర్యంలో నిర్ధారణ శిబిరం బుధవారం డోన్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగింది. ఉదయం 10 నుండి సాయంత్రం 4 వరకు కొనసాగిన ఈ శిబిరంలో మానసిక, శారీరక, బహుళ వైకల్యాలు, సెరెబ్రల్ పాలసీ, అంధత్వం వంటి సమస్యలతో ఉన్న అనేక మంది పిల్లలు పాల్గొన్నారు. వైద్య నిపుణులు కుమారి ప్రియా వర్మ, శ్రీతివారి పర్యవేక్షణలో పిల్లలకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మూడు చక్రాల సైకిళ్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, బోధన సామగ్రి వంటి ఉపకరణాల కోసం గుర్తింపు చేశారు.జిల్లా విలీన విద్య సమన్వయకర్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త ఎండి ప్రసన్నకుమార్, అన్ని పిల్లలు బడిలో నమోదు అయ్యేందుకు, నియమితంగా చదువుకు హాజరుకావడానికి ప్రేరేపించారు. డోన్ మండల విద్యాధికారి ప్రభాకర్ మేనరిక వివాహాలు దివ్యాంగతకు ప్రధాన కారణమవుతాయన్న అవగాహన కల్పించారు. ఎంఈఓ రఘునాయక్ ప్రత్యేక అవసరాలు గల




పిల్లలను గుర్తించి పాఠశాలలో నమోదు చేసి, అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు.సహాయ సమన్వయకర్త మండ్ల శ్రీనివాసులు భవిత కేంద్రాల సేవలు, ఇంటి వద్ద విద్యా కార్యక్రమాలు, రిజర్వేషన్లు, పరీక్షల్లో సడలింపులు వంటి ప్రభుత్వ సదుపాయాలను వివరించారు.ఫిజియోథెరపిస్టులు, స్పెషల్ ఎడ్యుకేటర్లు, సహిత విద్య ఉపాధ్యాయులు, కేర్ గివర్ వాలంటీర్లు పాల్గొన్న ఈ శిబిరానికి అన్ని గ్రామాల నుండి తల్లిదండ్రులతో పాటు అనేక మంది పిల్లలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అరటి రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు

– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

– : నార్పల మండలంలోని గడ్డంనాగేపల్లి గ్రామ పరిధిలో అరటి పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

**అనంతపురం, నవంబర్ 26 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** – అరటి రైతులను ఆదుకునేందుకు చర్యలు తగిన తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నార్పల మండలంలోని గడ్డంనాగేపల్లి గ్రామ పరిధిలో అరటి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా గ్రామ పరిధిలో రైతు హరీష్ తోటలో రెండవ క్రాప్ అరటిని, అనంతరం రైతు ముత్యాలు తోటలో మొదటి క్రాప్ అరటిపంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంటకు సోకే సిగతోక డిసీజ్ తగ్గించడానికి ఏమైనా నివారణ చర్యలు ఉన్నాయా, అరటి మొక్కలను ఎప్పుడు నాటాలి, ఫ్రూట్ కేర్ యాక్టివిటీ చేపట్టారా, ఒక ఎకరాకు ఎంత పెట్టుబడి అవుతుంది, ఎన్ని క్వింటాళ్ల దిగుబడి వస్తుంది, తదితర వివరాలను రైతులతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో పంటలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాల వారీగా షెడ్యూల్ ఏర్పాటు చేయాలని, రైతులకు సిగతోక డిసీజ్, ఇతర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అరటిపంటలో ఫ్రూట్ కేర్ యాక్టివిటీలను బాగా చేయగలగాలన్నారు. రాబోయే కాలంలో



అరటి నాణ్యత పెరగడానికి ఏం చేయాలి అనేది ప్రణాళిక రూపొందించాలన్నారు. ఒకటే పంటను పదేపదే సాగు చేయడం ద్వారా ఇబ్బందులు వస్తాయని, పంట మార్పిడి చేయాలని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు కూడా ఇందుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలోని 200 గ్రామాల పరిధిలో ఎంపిక చేసిన రైతుల పొలాల్లో పంట నమూనా ప్రకారం డెమోన్స్ట్రేషన్ చేయాలని, ఇందులో రైతులందరూ పాల్గొనేలా చూడాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా తీసుకునే పంటకు 6 రూపాయలు, ఎగుమతి చేసే పంటకు ఎనిమిది రూపాయలు చెల్లించాలని కంపెనీలతో మాట్లాడడం జరిగిందని, ట్రేడర్స్, ఎగుమతి దారులతో వచ్చే రెండు



రోజుల్లోగా మరోసారి మాట్లాడుతామన్నారు. రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రెండవ పంటలో నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని కోరగా, ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించాలని రైతులు కోరారు. – లిఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ ఏపీడి ధనంజయ, హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య, తహసీల్దార్ అరుణకుమారి, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ జగన్ మోహన్ రెడ్డి, రైతులు పాల్గొరు

## కూటమి ప్రభుత్వం సంకల్పం ,రైతన్నకు రారాజు హెూదా

చంద్రబాబు , అఖిల ప్రియ అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

టీడీపీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప



**శిరివెళ్ళ : ప్రజా జ్యోతి నవంబర్ 26.** రానున్న ఐదేళ్లలో రైతన్నకు రారాజు స్థానం కల్పించడం కూటమి ప్రభుత్వ ధ్యేయం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప తెలిపారు.శిరివెళ్ళ మండల కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు చేపట్టిన రైతుల ఇంటింటి సందర్శన కార్యక్రమంలో యామ గుర్రప్పముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆదాయాన్ని పెంపొందించే కొత్త విధానాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ముందుండి అమలు చేస్తున్న రైతు సంక్షేమ చర్యలు ప్రతి రైతుకు చేరాలని యామ గురప్ప పిలుపునిచ్చారు.రైతులు ఆధునిక సాగు పద్ధతులు , తక్కువ రసాయన వినియోగం , సేంద్రీయ వ్యవసాయం వంటి కొత్త ఆవిష్కరణలను అనుసరించాలని సూచించారు. నీటి వినియోగాన్ని సద్వినియోగం చేసుకుంటూ పంటల లాభదాయకత పెంచే ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక రైతాంగ పథకాలను సద్వినియోగం చేసుకుంటే రైతు కుటుంబాల జీవన స్థితి మరింత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండలం కేంద్రంలోని కూటమి నాయకులు , వ్యవసాయ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారం:

తెదేపా పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ల చంద్ర శేఖర్ బి



**నందవరం నవంబర్ 26(ప్రజా జ్యోతి ):** ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు బి వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండలం,పులచింత గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్ గ్రామ టిడిపి నాయకులు బండే గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతి రైతును భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం రైతులకు అందించిన సంక్షేమం, ముఖ్యంగా అన్నదాత సుఖీభవ రెండు విడతలప్రయోజనాల గురంచి వివరంచి, వారి అభిప్రాయాలను తెలుసుకోని డోర్–టు–డోర్ ప్రచారం చేస్తూ లబ్ధిదారులకు కరపత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నందవరం మండలం కన్వీనర్ ఖాసీం వలి,చైర్మన్ ధర్మపురం గోపాల్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జార్జి కారొనేషన్ క్లబ్ నందు నూతన జిమ్ సెంటర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక టీబి రోడ్డు లోని జార్జి కారొనేషన్ క్లబ్ నందు నూతన జిమ్ సెంటర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో అడిషనల్ పి పి మార్తల సుధాకర్ రెడ్డి,డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి,రామసుబ్బారెడ్డి,బద్వేలు రవీంద్రనాథ్ రెడ్డి,పాణ్యం నాగముని రెడ్డి,రిటైర్డ్ ఎస్సై ఆంజనేయులు,సుబ్బారెడ్డి,ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం ఘనంగా రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నవంబర్ 26 1949 భారత రాజ్యాంగ సభ ద్వారా రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు. ఈ రాజ్యాంగం అతి పెద్ద, పొడవైన లిఖిత రాజ్యాంగంగా ప్రసిద్ధి చెందినదన్నారు. కాబట్టి భారత రాజ్యాంగ దినోత్సవంగా దేశ ప్రజలు తెలుసుకోవాలన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ ఆమోదించింది అయితే అమలులోకి రావడం మాత్రం 1950 జనవరి 26న జరిగిందన్నారు.దానిని రిపబ్లిక్ డే(గణతంత్ర దినోత్సవం) అంటారు. కాని ఆమోదించిన రోజు నవంబర్ 26న భారత ప్రభుత్వం 2015 నుంచి రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించింది. అయితే ఆరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో కీలక ప్రసంగాలు చేశారు. భారత ప్రజలు సామాజిక ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యం పొందాలి అన్నారు. హక్కుల కంటే బాధ్యతలు కూడా ముఖ్యమే అన్నారు. ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడమే కాదు అది జీవన విధానం అన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్టోర్ ఎస్ ఎస్ జి బాలయ్య, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్బమ్మ ,వై.ఆర్.కే రెడ్డి, ఎంపీ రావు, నాగన్న, రాంబాబు, శేఖర్, రాజు, రమణ, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

: సిఐటియు డిమాండ్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి

**డోన్ ప్రజా జ్యోతి న్యూస్** కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వాలు కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని కోట్లాది కార్మిక కుటుంబాలను చీకటి పాలు చేసే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.మాణిక్యం శెట్టి, టి.శివరాం,పట్టణ ఉపాధ్యక్షులు నక్కి శ్రీకాంత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం స్థానిక బేతంచర్ల సర్కిల్ రోడ్డులో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 50 కోట్ల కార్మిక కుటుంబాల జీవితాలను చీకటి పాలు చేసే లేబర్ కోడ్స్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే గాక ఇది స్వాతంత్రం తరువాత కార్మిక వర్గ ప్రయోజనార్థం చేపట్టిన సంస్కరణలలో భాగమని నరేంద్ర మోడీ మాయమాటలతో ఎక్స్ లో పోస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారీ వర్గాలకు వరం లాంటిదని కార్మిక వర్గానికి శాపం లాంటిదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడున్న 44 కార్మిక చట్టాలు కల్పిస్తున్న కనీస సౌకర్యాలు,హక్కులను సైతం అధికారికంగా కాల రాయడమేనని పారిశ్రామిక కార్పొరేట్ వర్గాల దాడికి శ్రామిక కార్మిక వర్గాలను బలి పశువులు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రపంచ కార్మికులు ఏకమై సాధించుకున్న 8 గంటల పని విధానం ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మాత్రం మోడీ చెప్పిందే తడవుగా 8 గంటల పని విధానాన్ని కాలరాసి 13 గంటల పని విధానాన్ని అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానించడం కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా వేతనాలను పెంచకుండా ఇచ్చిందే తీసుకోవాలనడం సమ్మె చేసే హక్కు లేకుండా యూనియన్ పెట్టుకోవాలంటే లేనిపోని షరతులను పెట్టి కార్మికులను కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్మికులను నయా బానిసలుగా చేస్తూ పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను అవలంబించడం లాంటి మోడీ బాబు చర్యలను సిఐటియుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు .కరోనా కంటే ముందే వేజ్ కోడ్ ను పార్లమెంట్ ఆమోదించిందని మరో మూడింటిని కరోనా టైంలో ఆమోదించిందని వీటిని వ్యతిరేకిస్తూ గత ఏడు సంవత్సరాల నుండి వరుసగా సార్వత్రిక సమ్మెలతో సహా భారత కార్మిక వర్గం అనేక రకాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుం




డడంతో వాటి అమలుకు సాహసించని కేంద్ర ప్రభుత్వం అదును చూసి బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే అమలుకు నిర్ణయించడం మోడీ కుటిలత్వానికి నిదర్శనం అన్నారు.మరోవైపు ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా తనకు కావలసిన అదాని అంబానీ లకు కట్టబెట్టడం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేకపోవడం లాంటి చర్యలతో నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా ద్రోహులుగా భారత చరిత్రలో నిలిచిపోతారని ఇప్పటికైనా ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని లేనియెడల రాబోవు కాలంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు కార్మికులు కర్షకులు ఉద్యోగులు ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, శ్రీను, రంగడు, నాగరాజు, మహేష్ ,మద్దయ్య,సూరన్న,తిమ్మయ్య,బాలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం.

విద్యార్థులకు అవగాహన కల్పించాలి:
సి.రంగయ్య సమతా సైనిక్ దళ్
రాష్ట్ర అధికార ప్రతినిధి



**ఏమ్మిగనూరు నవంబర్ 26(ప్రజా జ్యోతి ):** భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శనీయమని, విద్యార్థి దశ నుంచే రాజ్యాంగంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సమతా సైనిక దళ్ అధ్యక్షులు సి.రంగయ్య అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక సమతా సైనిక దళ్ కార్యాలయంలో మంగళవారం 76వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాల రంగయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని 2015 సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. ప్రపంచంలోని కోట్లాది మందికి మన రాజ్యాంగం ఒక అత్యుత్తమ మోడల్ (నమూనా)గా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, రాజకీయ అవసరాల కోసం రాజ్యాంగ సవరణలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ సవరణలు జరిగినా, రాజ్యాంగం యొక్క మౌలిక విలువలను, ఆత్మను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ముఖ్యంగా భావి పౌరులైన పిల్లలకు రాజ్యాంగం పట్ల గౌరవం, అవగాహన పెంచేందుకు 5వ తరగతి నుంచే పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ పాఠాలను చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు రాజోలుప్ప,నాగప్ప, రాయలసీమ నాయకులు పరమేష్, గోవిందు, వెంకటేష్, స్థానిక సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొని రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

# జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం



**పోడూరు, నవంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసం అని వైస్సార్సీపీ చేనేత జిల్లా ఉపాధ్యక్షులు వీరా మల్లికార్జనుడు,రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ చేనేత విభాగం ప్రదాన కార్యదర్శి శిద్దాని మల్లిఖార్జున రావు,పాలకొల్లు నియోజకవర్గ చేనేత విభాగం అద్యక్షులు సప్పవరపు ప్రసాద్ డిమాండ్ చేశారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం రావిపాడు లో బుధవారం కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వెంటనే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు విషయంలో ను, చేనేత విభాగం లోను మోసం చేసిందని మండిపడ్డారు. 50 సంవత్సరాల నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ ఇచ్చే జి ఒ చేసిన ఆ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేస్తే, ఈరోజు కూటమి నెరవేర్చ లేదాన్నారు.100 యూనిట్స్ ఉచిత విద్యుత్ తో పాటు ఏడాదికి రూ.24000 చొప్పున నేతన్న నేస్తం పథకం ఇచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చితే కూటమి ప్రభుత్వం 200 యూనిట్స్ ఉచిత విద్యుత్ తో పాటు ఏడాదికి రూ.25000 ఇస్తానని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి నెరవేర్చలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి 18 నెలలైనా ఇంతవరకు ఇచ్చిన హామీ ప్రకారం కొత్త పెన్షన్, ఉచిత విద్యుత్ ఇవ్వలేదన్నారు. కనీసం గతంలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చే 100యూనిట్స్ గల ఉచిత విద్యుత్ ఏడాదికి రూ. 24000 నేతన్న నేస్తం పథకం లేదని విమర్శహించారు. చేనేతకార్మికులకు 100 యూనిట్స్ ఉచిత విద్యుత్, నేతన్న నేస్తం రూ.24000 పథకం కొనసాగించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ చేనేత విభాగం ప్రదాన కార్యదర్శి శిద్దాని మల్లిఖార్జున రావు, పాలకొల్లు నియోజకవర్గ చేనేత విభాగం అద్యక్షులు సప్పవరపు ప్రసాద్ డిమాండ్ చేశారు.

# పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సదుపాయాలుఅందుబాటులోకి ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు నవంబర్ 26(ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణం లో ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్య సేవలు, సదుపాయాలు మరియు ప్రభుత్వానికి పంపాల్సిన ప్రతిపాదనలపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది అద్భుతంగా పనిచేస్తున్నారన్నారు. విపక్షాలు ఆస్పత్రిపై దుష్ప్రచారం చేస్తూ వైద్యుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆక్షేపించారు. క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయించేందుకు ఇప్పటికే కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని గుర్తుచేశారు. పీపీపీ ద్వారా ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రికి అధునాతన వసతులు సమకూరాయని తెలిపారు. పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రికి పీపీపీ పద్ధతిలో సిటీ స్కాన్ వస్తే పేదలకు



తక్కువ ధరకే సేవలందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. పీపీపీ చార్జీలపై ప్రభుత్వ అజమాయిషీ వల్ల పేదలకు అధునాతన వైద్య పరికరాలతో కూడిన వైద్యం ఉచితంగా లభిస్తుందన్నారు. ఎమ్మిగనూరుకు చిన్నారులకు సంబంధించిన ఎస్ఎన్సీయూ మంజూరు కావడం హర్షణీయం అన్నారు. రూ.30 లక్షలతో ఆయూష్ భవనం కూడా కేంద్రం నుంచి మంజూరైందన్నారు.




ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రిని 200 పడకలకు అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జనాభా పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సులు మరియు వైద్య సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమైనది:

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు వై.ఆనంద్




**గుంతకల్లు నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** నవంబర్ 26 భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక పట్టణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎం ఆర్ పి ఎస్ గుంతకల్లు నియోజకవర్గా అధ్యక్షుడు ఎల్లిపాయల ఆనంద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ దేశాల్లోకెల్లా మన భారతదేశ రాజ్యాంగం చాలా అత్యుత్తమైనదని, భారత రాజ్యాంగం పటిష్టంగా ఉండడం వల్ల మనదేశంలో అంతర్ యుద్ధాలు కానీ రాజకీయ అస్తిత్వం గానీ, సైనిక పాలన కానీ ఇతర దేశాల మాదిరి ఎప్పుడు జరగలేదు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలిగారు. బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్ కల్పిస్తూ వారిని ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అవకాశాలు కల్పిస్తూ విధంగా భారత రాజ్యాంగం లిఖించబడినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అరుణ్, కిరణ్, సుదీప్, రవి,నవీల్,కౌశిక్, రామంజి,సుదీప్, నవీన్, అజయ్ పాల్గొన్నారు.

## రైస్ మిల్ ను ఆకస్మిక గా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**పోడూరు, నవంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామం లో రంగరాజు రైస్ మిల్లును బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమానులతో మాట్లాడారు. ఖరీఫ్ 2025-26 సీజన్ సంబంధించిన ధాన్యం సేకరణ వేగవంతంచేయాలన్నారు. ధాన్యంతో వచ్చిన వాహనాలను దిగుమతి చేసి వెంటనే పంపి వేయాలని అన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు జరిగినది స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ అండ్ బి రిజిస్టర్ లను పరిశీలించారు. ధాన్యమును త్వరితగతిన దిగుమతి చేసుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్ యజమానులు కస్టోడియన్ అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ట్రక్ షీట్ వివరాలను కస్ట్రోడియన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిల్లు ఆవరణ పర్యవేక్షణ చేసి ధాన్యం బస్తాలు స్టాకును పరిశీలించారు. మిల్లు వద్ద అన్లోడ్ చేస్తున్న వాహనాలను పరిశీలించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి విజయవంతం పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులను రైస్ మిల్ యజమానులను ఆదేశించారు. ఈ సందర్భంలో తాహసిల్దార్ వై దుర్గా కిషోర్, డీటీ నాగదేవి, రైస్ మిల్ యజమాని రంగరాజు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




**గుంతకల్లు నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ (ఆటోనమస్) లో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కుని రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరై, భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పమాల అర్పించి నివాళులర్పించారు.భారత రాజ్యాంగానికి పితామహుడిగా గుర్తింపబడిన అంబేద్కర్ సేవ లు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడు తూ భారత రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ,న్యాయం, సౌభ్రా తృత్వం వంటి ఉన్నతమైన విలువలను ప్రతిబింబిస్తుందని సూచించారు. యువత ఈ విలువలను ఆచరణలోకి తెచ్చే బాధ్యత వహించాలని ఆయన చెప్పారు.రాజనీతి శాస్త్ర విభాగ ఉపన్యాసకురా లు ఎస్. దేవి చైతన్య రాజ్యాం గ నిర్మాణ ప్రక్రియ, రాజ్యాంగం లోని కీలక అంశాలు,మరియు నేటి సమాజంలో రాజ్యాంగ పరిరక్షణ ప్రాముఖ్యత వంటి అంశాలపై విశదీకరించారు. రాజ్యాంగ దినోత్సవం నిర్వహ ణ ద్వారా విద్యార్థుల్లో ప్రజా స్వామిక భావజాలం మరియు పౌరసత్వ అవగాహన పెంపొం దుతుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆన్‌లైన్ క్విజ్ నిర్వహించారు.ఆన్లైన్ క్విజ్ లో పాల్గొన్న విద్యార్థులకు ఇ-సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ ఉపోద్ఘాతం (ప్రీయాంబుల్)ను సమూహంగా వచనం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి ఉపోద్ఘాతం లోని ప్రజాస్వామిక విలువ లను గంభీరంగా పఠించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. రవి శంకర్ శర్మ , ఐ క్యూ ఏసి కోఆర్డిన్ బి. జమీల బీబీ, డబ్ల్యూ ఈ సి కోఆర్డిన్ బి.వాణి శ్రీ, అధ్యాపకు లు డా. కె. గోపి నాయక్, హెచ్. మరీస్వామి, వై.వనజమ్మ మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోటి సంతకాల - ప్రజా శక్తి ప్రతి ఘటన

# యువ నాయకుడు ఎర్రకోట రాజీవ్ రెడ్డి





**ఏమ్మిగనూరు నవంబర్ 26(ప్రజా జ్యోతి ):** కూటమి ప్రభుత్వం చెపట్టిన పీపీపీ విధానం ద్వారా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే ప్రయత్నం పూర్తిగా ప్రజావ్యతిరేకమని, విద్యార్థుల భవిష్యత్తుకు ముప్పు అని వైఎస్సార్ విద్యార్థి విభాగము తరపున జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఈ రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు ఘాటుగా విమర్శించారు. వైస్సార్సీపీ నియోజకవర్గ వైస్సార్సీపీ విద్యార్థి విభాగ అధ్యక్షులు బలరాం యాదవ్, కర్నూల్ జిల్లా వైస్సార్సీపీ విద్యార్థి విభాగ కార్యదర్శి ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార వింగ్ అధ్యక్షుడు చాంద్ బాషా, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన రాజీవ్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ఒక హక్కు, తిరుగుబాటు చేయడమే, విద్యార్థుల బాధ్యత, ప్రైవేటీకరణ పేరుతో వైద్య విద్యను, అవకాశాలను, పేదవారి కలలను కాలరాయడానికి కూటమి ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను విద్యార్థులు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు.పీపీపీ విధానం పేదల భవిష్యత్తుపై దాడి, పీపీపీ విధానం ప్రవేశపెట్టడం అంటే ప్రభుత్వ మెడికల్ సీట్లపై, ఫీజులపై, అవకాశాలపై కార్పొరేట్ ఆధిపత్యం పెరగడమేనని, ఎప్పుడూ ప్రభుత్వ వైద్య విద్యను బలోపేతం చేసిన వైఎస్సార్ కుటుంబ భావజాలానికి ఇది విరుద్ధమని గుర్తుచేశారు. మీరు రేపటి వైద్యులు మీ భవిష్యత్తు కోసం మేము పోరాడతాం, వైద్య విద్యలో సమానత్వం కోసం, పేద–మధ్య తరగతి విద్యార్థులకు అందుబాటు కోసం, వైఎస్సార్ తీసుకొచ్చిన ప్రజా సంక్షేమ భావజాలాన్ని కాపాడడం అందరి బాధ్యత అని విద్యార్థుల్లో చైతన్యం నింపారు.ఈ సంతకాల సేకరణ ఉద్యమం కేవలం ఒక కార్యక్రమం కాదు, కూటమి ప్రభుత్వ అన్యాయాలను అడ్డుకునే మహా ప్రజా ఉద్యమమని, ప్రతి విద్యార్థి విద్యార్థిని లు ఒక హీరోలా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ రెడ్డి ప్రసంగం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పోరాటస్ఫూర్తి నింపింది. పీపీపీ విధానాన్ని వ్యతిరేకించే ఈ ప్రజా ఉద్యమం లో యెమ్మిగనూరు విద్యార్థుల హస్తం బలంగా వినిపించింది.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ వాలంటీర్స్ వింగ్ అధ్యక్షులు బాబులాల్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రాళ్లదొడ్డి చాంద్ బాషా ఇంతియాజ్,రాము,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ దళిత సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ

# మాదిగల దినోత్సవం కరపత్రాలు విడుదల



**గుంతకల్లు నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** రాయలసీమ దళిత సంఘం (ఆర్డీఎస్) తగరం. రామాంజనేయులు ఆధ్వర్య ములో ప్రపంచ మాదిగల దినోత్సవం సందర్భముగా డిసెంబర్ 29న జరుగు మాదిగల మహా సమ్మేళనం కరపత్రాలను రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా మాజీ గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, రిటైర్డ్ ఎమ్మార్వో జిఎంవి చలపతి, పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం జరుపు కోవడం చాలా సంతోషంగా ఉంది. 1949 నవంబర్ 26 న రాజ్యాంగం సమర్పించడం జరిగిందని, రోజు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రాసి దేశ ప్రజల సంక్షేమము బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు, భారత రాజ్యాం గం ప్రకారం దేశ ప్రజల నడుచు కుంటే ప్రపంచంలోనే భారత దేశం నెంబర్ వన్ అవుతుంది. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్క పౌరుడు కొనసాగించా లని మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాయలసీమ దళిత సంఘం (ఆర్డీఎస్) వ్యవస్థాపక అధ్యక్షు లు తగరం.రామాంజనేయులు మాట్లాడుతూ డిసెంబర్ 29వ తేదిన గుంతకల్లు పట్టణంలోని అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ నందు మాదిగల మహా సమ్మేళనం ప్రపంచ మాదిగ దినోత్సవం సందర్భంగా సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు సీనియర్ నాయకులు పాల్గొంటారు మాదిగల ఐక్యత మన భవిష్యత్ భరోసా మహా సమ్మేళనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మాదిగ విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై భీమలింగా మాట్లాడుతూ మాదిగల ఐక్యతతో ఉంటేనే భవిష్యత్ తరాలకు సామాజి కంగానే ఆర్థికంగానే రాజకీయం గానే ముందుకు సాగే అవకా శం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్క మాదిగ ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాల ని కోరడమైనది.ఎంఎస్పి జిల్లా గౌరవ అధ్యక్షులు సి.నరసిం హులు మాట్లాడుతూ ఎక్కడి కైనా మాదిగ జాతి భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని ముందు కు సాగే అవసరం ప్రతి మాదిరి గా ఉంది మాదిగల సంఖ్యాబ లం ఉన్నప్పటికీ రాజకీయ ప్రాధాన్యత లేదు ఇప్పటికైనా మనము ఐక్యతతో ఉంటే రాజ్యాధికారం దక్కుతుంది అని తెలిపారు.ఎస్సీ ఎస్టీ సంరక్షణ సమితి అధ్యక్షులు ఎం.మహేంద్ర మాట్లాడుతూ మన జాతి ఐక్యతతో ఉండేం దుకు మన జాతి పతిష్టంగా ఉండేందుకు ఇలాంటి సమ్మేళ నాలు ఉపయోగపడతాయి ఈ సమ్మేలానికి మీరంతా తరలివ చ్చి మన మాదిగల సామాజిక రాజకీయ పోవటానికి భయం అంత శక్తిని పొందుకొని పెంచు కొని మన శక్యం చూపిద్దాం. ఈ సమ్మేళనానికి తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. వైఎస్ఆర్పి నాయకులు గద్దల భావన్న మాట్లాడుతూ మాదిగ సమా జం వేలాది సంవత్సరాల గొప్ప చరిత్ర కలిగి ఉన్నప్పటికిని తరతరాలుగా వివక్షకు గురవు తూనే ఉన్నాం కారణము మన లో ఐక్యత లేకపోవడమే ఇప్ప టికైనా మాదిగ జాతి భవిష్య త్తును దృష్టిలో పెట్టుకుని ఐక్య తతో ముందుకు సాగే అవస రం ప్రతి మాదిగ కు ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎం.నరేష్ ఎంఎస్పి మండల అధ్యక్షులు బాలాంజ నేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాసులు, మోహన్,నరసప్ప,రామచంద్ర,ఎర్రి స్వామి,సంపత్,లాలెప్ప, రాయలసీమ దళిత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలారి. ఎర్రి స్వామి, అనంత పురం జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బండారు సురేంద్ర బాబు, ఆర్డిఎస్ గుంతకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి రవికుమార్,ఆర్డిఎస్ పట్టణ ఉపాధ్యక్షులు పారామల్లేసు పట్టణ కార్యదర్శి ఎం.నాగ మురళి,వైటి. చెరువు ఆనంద్, బి.నాగరాజు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశానికి రాజ్యాంగమే దిక్సూచి

ఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ స్వామిదాస్ మాదిగ



**గుంతకల్లు నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** భారతదేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని ఎందుకంటే ఇది దేశ పాలనకు మార్గనిర్దేశం చేస్తుంది మరియు పౌరులకు స్వేచ్ఛ,సమానత్వం, న్యాయం మరియు సౌభ్రాతృ త్వాన్ని అందిస్తుంది. రాజ్యాంగం అనేక మతాలు, కులాలు, జాతులు ఉన్నప్పటికీ దేశాన్ని ఏకతాటిపై నడిపించే శక్తిగా పనిచేస్తుందని ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ స్వామిదాస్ మాదిగ అన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవా న్ని పురస్కరించుకొని బుధవారం గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ రాజ్యాంగ దినోత్సవం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ స్వామి దాస్ మాదిగ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినో త్సవాన్ని ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవిల్ స్వామి దాస్ మాదిగ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులు రచించి భారతదేశానికి అందించిన దినం 1949 నవంబర్ 26 వ తారీఖున సమర్పించడం జరిగింది. కావున రాజ్యాంగం భారత దేశానికి దశ దిశ చూపిన దిక్సూచి అని భారత ప్రజలం దరికీ స్వేచ్ఛ సమానత్వం జీవించే హక్కును కల్పించినది భారత రాజ్యాంగమే ఈరోజు భారతదేశంలో పార్లమెంటు విధానము,శాసనసభ విధా నము,పోలీసు వ్యవస్థ, జ్యుడీ షియల్ వ్యవస్థ అన్ని కూడా భారత రాజ్యాంగంలో పొందు పరిచిన ప్రకారమే నడవాలని ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించినది భారత రాజ్యాం గం భారత రాజ్యాంగం పట్ల భారతీయులందరూ మెలగా లని భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని చూపిన మార్గమే భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో దేశాల రాజ్యాంగాలను చదివి, పార్లమెంటు విధానాన్ని బ్రిటన్ నుండి ఆదేశ సూత్రాలు ఐర్లాం డ్ నుండి వివిధ దేశాల రాజ్యాంగా లను పరిశోధించి పరిశీలించి, అందులోని మంచి సూత్రాలను తీసుకొని భారత దేశ దృఢ రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించడం జరిగిన ది. కావున ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని అనుస రించి నడుచుకోవాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల ని పిలవడం జరిగింది. అనంత రం సంచారజాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై. శ్రీనివాసు లు మాట్లాడుతూ ఈరోజు భారత దేశంలో అన్ని వ్యవ స్థలు సక్రమంగా పనిచేస్తున్నా యంటే అది భారత రాజ్యాం గం కల్పించిన హక్కే! ఆసియా ఖండంలోని భారత రాజ్యాంగం దృఢ రాజ్యాంగం. మహనీయు లు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి యావత్ భారతీయులందరూ కృతజ్ఞ తలు తెలియ జేయవలసినదే! మరియు ఎస్సీ ఎస్టీ రక్షణ కమిటీ గుంతకల్ డివిజన్ అధ్యక్షులు ఎం.మహేంద్ర మాట్లాడుతూ, భారతదేశం లో ఎన్నో దేశాలలో లేని స్వేచ్ఛ మన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ కొనియాడినారు.ఎస్సీ ఎస్టీ జేఏసీ గుంతకల్ టౌన్ కార్యదర్శి జన్నే మస్తానయ్య మాట్లాడుతూ నేటికీ చెక్కుచె దరని రాజ్యాంగం మన భారత రాజ్యాంగం భారత రాజ్యాంగం వలన అణగారిన వర్గాలకు హక్కుల ప్రసాదించి ప్రజలంద రికీ స్వేచ్ఛను ప్రసాదించిన మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆయన ఆశయాలను కొనసాగించాలని అందరికీ పిలుపునివ్వడం జరిగింది.దళిత నాయకురాలు గుంతకల్లు మున్సిపల్ కౌన్సిలర్ విద్యా రాణి మాట్లా డుతూ మహిళల కోసం ప్రత్యేక హక్కులను, చట్టాల ను,ప్రసాదించిన మానవతా మూర్తి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ అంటూ ఈరోజు నేను రెండు మార్లు కౌన్సిలర్ గా, రిజర్వేషన్ల లో ఎన్నికైన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ రాజ్యాంగంలో మహిళల కు పొందుపరిచిన రిజర్వేషన్లు వల్లనే నేను గుంతకల్ మున్సి పాలిటీలో కౌన్సిలర్ గా ఎన్నిక వడం జరిగిందని,ఈ సభా లో తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాం మాదిగ, పెద్దన్న మాదిగ,ఆదినారాయణ మాదిగ, రామచంద్ర మాదిగ, రాజేందర్ నగర్ వీరేష్,నర్సప్ప, ఎస్ ఎన్ పేట శేఖర్, ఎమ్మార్పీ ఎస్ యువసేన నాయకులు హరీష్,రమేష్, మాతన్న, రాజేష్, వై టీ చెరువు ఆనంద్ రేగులపాడు రామాంజనేయు లు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, స్టేట్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య నూతన ప్యారడైజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం.

**ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్,టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు.**

**ప్రారంభోత్సవానికి హాజరైన అనంతపురం ఉమ్మడి జిల్లా జనసేన నియోజకవర్గ ఇన్చార్జులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.**





**అనంతపురం బీ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )**నేడు అనంతపురం జిల్లా కేంద్రంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు,స్టేట్ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వరయ్య గారి నూతన ప్యారడైజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం మరియు ప్రారంభోత్సవ పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి జనసేన జిల్లా అధ్యక్షులు మరియు అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్,టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.అదేవిధంగా అనంతపురం ఉమ్మడి జిల్లా జనసేన నియోజకవర్గ ఇన్చార్జులు ప్రత్యేక ఆకర్షణగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అంకె ఈశ్వరయ్య గారు ఆర్థికంగా మంచి స్థాయికి ఎదగాలని హాజరైన అతిథులు అందరూ తెలియజేశారు.ఈ ప్రారంభోత్సవంలో జనసేన నాయకులు, జనసేన వీరమహిళలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.అనంతరం అందరికీ ప్రత్యేక విందును ఏర్పాటు చేయడం జరిగింది.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్




**ఆదోని, నవంబర్ 26(ప్రజా జ్యోతి ):**జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆదోనిలోని పత్తి మిల్లు వద్ద జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, కొనుగోలు సంబంధిత సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. అంతేకాక, తేమ, మరియు రంగు మార్పు ఉన్న పత్తిని, పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ (ఇంచార్జి) కొండయ్య, తహశీల్దార్ (ఇంచార్జి) బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉద్దరాజు రామం ను ఆదర్శంగా తీసుకోవాలి .



**పోడూరు, నవంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**నీతికి నిజాయితీకి నిబద్ధతకు విలువలతో కూడికున్న నిస్వార్థపరుడు కామ్రేడ్ ఉద్ద రాజు రామం అని సిపిఎం మండల కార్యదర్శి పి మోహన్ రావు అన్నారు. కామ్రేడ్ ఉద్ద రాజు రామం 31వ వర్ధంతి వేడుకలు బుధవారం ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు తోటపల్లి సత్యనారాయణ, నెక్కంటి కృష్ణమూర్తి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తలుపురి బుల్లబ్బాయి మాట్లాడుతూ రైతు ఉద్యమ నిర్మాతగా అఖిల భారత కిసాన్ సభకు అధ్యక్షులుగా పనిచేసి రైతు సమస్యలపై పోరాడి మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. గోదావరి జలాల వినియోగానికి చక్కటి మార్గం చూపారని అన్నారు. పార్లమెంటులో రైతు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసేవారు అన్నారు. రామం కృష్ణ భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి రంగారావు, కుష్మే జయరాజు, సిర్రా విగ్నేశ్వరుడు, రొక్కాల దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి పెన్షన్ భవనంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గుత్తి నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** గుత్తి పట్టణంలో ని ఫుట్బాల్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన ర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో విజయ లక్ష్మి మాట్లాడుతూ భారత ప్రజల మైన మేము భారత దేశాన్ని సర్వ సత్తాక,సామ్య వాద,లౌకిక ప్రజా స్వామ్య ,గణతంత్ర రాజ్యంగా నిర్మించు కోవడానికి పౌరులందరికి సాంఘీక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచనల లోను ,భావ ప్రకటనల లోను,విశ్వాసం లోను,నమ్మకం లోను,ఆరాధనలోను,స్వేచ్ఛనూ,స్థితి గతుల్లోను ,అవకాశాల్లో ను,సమానత్వాన్ని చేకూర్చడానికి ,అందరిలో వ్యక్తి గౌరవాన్ని ,జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతుత్వా న్ని పెంపొందించ డానికి 1949 ,నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్తు లో తీర్మానం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించు కుంటున్నాము అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి, సెక్రెటరీ రామ్ మోహన్,విజయ లక్ష్మి, వెంకట సుబ్బమ్మ, నారాయణరెడ్డి, ఫక్రుద్దీన్, అస్సన్ అహమ్మద్,నారాయణ శెట్టి, చెన్నారెడ్డి, శామ్యూల్, మద్దులేటి, భీమ లింగ మొదలగు వారు పాల్గొన్నారు.

## దేవనకొండ లోని ఎంపీపీ పాఠశాల లొ భారత రాజ్యాంగ దినోత్సవ లో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్

**కప్పట్రాళ్ల బుజ్జమ్మ**

**దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు**



ప్రజా జ్యోతి దేవనకొండ దేవనకొండ మండలం లోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు, భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ప్రపంచం లోకి అతి పెద్దదైన మన భారతదేశం రాజ్యాంగం పెద్దదని రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని మన దేశం లౌకిక దేశం మనమంతా అసమానతలు లేని సమాజం కొరకు కృషి చేయాలనిఅన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పాలక ప్రభుత్వాలు అమలు చేయాలని అప్పుడే గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి చెందుతాదని అన్నారు ప్రజలందరూ రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగంలో ఉన్న హక్కులు అమలు చేసుకోవడానికి మనమంతా కృషి చేయాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ , దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్రనాయుడు విచ్చేసి రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# ప్రత్తిపాడు లో ఘనంగా భారత రాజ్యాంగం దినోత్సవం వేడుకలు






**కాకినాడ జిల్లా నవంబర్ 26( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు సూర్య ప్రభ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కుమార్ బాబు,గ్రామపంచాయతీ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి జ్యోతుల పద్మరాజు లు బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అందరూ ఫలాలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్ , పెద్దాపురం డిఎల్పిఓ బాలామణి, డిప్యూటీ తాసిల్దార్ పుణ్యవతి, సూపర్నెంట్ మూర్తి, వెలుగు ఏపిఎం జి శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు జ్యోతుల పద్మరాజు, బర్రె వీరబాబు, లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, వెంకటరత్నం, రాచపల్లి పీహెచ్సీ వైద్యాధికారి గీతా సుధా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని, జాతీయ గ్రామీణ ఉపాధి పథక సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య షష్టి వేడుకల్లో పాల్గొన్న వైసిపి నేత ముదునూరి మురళి రాజు

౦ ఆలయ కమిటీకి రూ.25 వేలు విరాళం



**కాకినాడ జిల్లా నవంబర్ 26(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ప్రత్తిపాడు: మండలంలోని చినశంకర్లపూడి గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ ఏపూరి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీకి అన్నదానం నిమిత్తం రూ. 25 వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిల్లా చిన్నా,ఏపూరి నాగమణి, మాజీ ఉప సర్పంచ్ పిడుగు సత్తిబాబు,ముదునూరి సీతారామరాజు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు,తేజ ప్రతాప్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.అలిగే మండలంలోని శరభవరం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## దువ్వూరు లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




**దువ్వూరు, నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని దువ్వూరు లో బుధవారం ఘనంగా నిర్వహించారు దువ్వూరు మండల కేంద్రంలోని బంగ్లా ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్యర్యంలో జన విజ్ఞాన వేదిక మరియు ఇతర సంఘాలను కలుపుకొని డా"బి.ఆర్. అంబేద్కర్ "భారత రాజ్యాంగాన్ని" పార్లమెంట్ కు 26-11- 1949 తేదీన సమర్పించిన రోజున పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. అజయ్ బాబు "ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా" ముఖ్య అతిధులుగా మరియు ఎ.వి. రమణయ్య జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్య నిర్వహణ కాలేజీ ప్రిన్సిపాల్ దుర్గన్న, హరేరామ్ జె.వి.వి మ్యాజిక్ కన్వినర్, సి.యన్ విద్యాసాగర్, జె.వి.వి సీనియర్ నాయకుడు ప్రసంగించారు. వక్తలు ప్రసంగాలలో రాజ్యాంగంలోని పీఠిక గురించి సమానత్వం, స్వేచ్ఛా, సౌభాతృత్వము సామాజిక, రాజకీయ న్యాయము, భావము, భావ ప్రకటన, విశ్వాసం వీటి గురించి వక్తలు చెప్పుకుంటూ వస్తూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులను అందించడమే కాదు భాధ్యతల్ని కూడా స్పష్టంగా నిర్ధారించింది. డా? బాబా సాహెబ్ అంబేద్కర్, డా" రాజేంద్ర ప్రసాద్ వంటి మహానుభావుల త్యాగం, దూరదృష్టి వల్లే సమాన అవకాశాల సమాజం దిశగా మన ప్రస్థానం ప్రారంభం అయ్యింది. డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ సభలో ప్రస్థావించిన " గరి ఎంత మంచిది అయిన దానిని అమలు పరిచే న్యాయకత్వం రాజకీయ. పార్టీలు సరియైనవి కాకపోతే ఈ రాజ్యాంగం లేని హక్కులను రాజ్యాంగ ఫలాలను సమానంగా ప్రజలు పొందలేరు. కాబట్టి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత భారతదేశ ఓటర్లదే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య కార్యకర్తలు వెంకట సుబ్బయ్య, ఎ.ఓబులేసు, ఎమ్ ఓబులేసు, ఇశ్రాయేలు,రాజా,సుబ్బరాయుడు,వినోద్ మరియు విద్యార్థులు,మహిళలు పాల్గొన్నారు.

## ఇండియన్ మిల్క్ డే సందర్భంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమం



**రుద్రవరం నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** చిన్న కంబలూరు గ్రామంలో ఇండియన్ మిల్క్ డే సందర్భంగా రైతులతో ముఖాముఖి ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మిల్క్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందిన డాక్టర్ వర్గీస్ కురియన్ గారి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎడి డాక్టర్ పి మనోరంజన్ ప్రతాప్ రైతులతో మాట్లాడారు పరిశుభ్రమైన పాల ఉత్పత్తి మరియు పాల అభివృద్ధిని పెంచుకోవడం ఎలా అనే అంశం గురించి రైతులలో అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో చిన్నకంబలూరు పశువైద్య సహాయకుడు ప్రవీణ్ పాల్గొన్నారు

## టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**గుంతకల్లు నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా టిడిపి ఎస్సీ సెల్ నాయకు లు జింకల జగన్నాథ్, చికెన్ జగన్, ఓ. చంద్రయ్య, నగర డోనా వీరేష్, ఎల్లప్ప, మాధవ్ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదని దేశ ప్రజలకు లభించిన వాగ్దానమ ని, రాజ్యాంగం ద్వారా కులం, మతం, ప్రాంతంతో సంబంధం తో లేకుండా ప్రతి భారతీయుల లకు న్యాయం, సమానత్వం గౌరవం లభిస్తుందని, పేదల, అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం రక్షణ కవచం గా ఉంటుందని తెలిపారు.

## ఘనంగా ఏసుక్రీస్తు రెండవ రాకడ మహోత్సవం

పాల్గొన్న పాస్టర్లకు, విశ్వాసులకు దుస్తువులు పంపిణీ



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్** పట్టణంలోని క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్‌లో ఏసుక్రీస్తు రెండవ రాకడ పండుగ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. రాయలసీమ ప్రాంతంలోని వివిధ జిల్లాల సమైక్య సంఘాలకు చెందిన పాస్టర్లు, విశ్వాసులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని కన్నుల పండగగా జరిగింది. ఈ కార్యక్రమం బైబిల్ మిషన్ ఏవో రెవరెండ్ బందెల రాజు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి మనిషి ఏసుక్రీస్తు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన బోధనలను జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. విశ్వాసనియత, దేవుని వాక్యాల ప్రాముఖ్యతను వివరించారు. 120 సంవత్సరాలు దేవుని సేవలో నిలిచిన ఫాదర్ దేవదాసు బోధనలను ఈ సందర్భంగా స్మరించారు. గుంటూరు బైబిల్ మిషన్ అధ్యక్షులు రెవరెండ్ సామ్యూల్ కిరణ్ ప్రోత్సాహంతో, కాకాని స్వస్థత శాల నుండి వచ్చిన వేలాది మంది భక్తుల కొరకు ప్రత్యేక స్వస్థత ప్రార్థనలు నిర్వహించారని తెలిపారు. అలాగే రాయలసీమ జిల్లాల నుండి వచ్చిన 700 మంది పాస్టర్లకు, 700 మంది మహిళలకు దుస్తులు అందజేశామని, ఈ సేవలను దేవుని మాహాత్మ్యంతో చేయగలుగుతున్నామని బందెల రాజు పేర్కొన్నారు. అనంతరం ముందస్తు క్రిస్టమస్ సందర్భంగా విశ్వాసులతో కలిసి కొవ్వొత్తుల ప్రదర్శనను నిర్వహించారు. డోన్‌లోని వైఎస్సార్ నగర్‌లో ప్రతి ఆదివారం జరుగుతున్న బైబిల్ మిషన్ ప్రార్థనలకు ప్రజలు హాజరై దేవుని ఆశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ మహోత్సవంలో చర్చి బోధకులు, విశ్వాసులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుగ్గలి తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 76వ భారత రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి తాసిల్దార్ కార్యాలయం సిబ్బందితో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివ్వాలి అర్పించిన తాసిల్దార్ రవికుమార్, అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తాసిల్దార్ రవికుమార్,మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ప్రపంచం లోకి అతి పెద్దదైన మన భారతదేశం రాజ్యాంగం పెద్దదని రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని మన దేశం లౌకిక దేశం మనమంతా అసమానతలు లేని సమాజం కొరకు కృషి చేయాలనిఅన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పాలక ప్రభుత్వాలు అమలు చేయాలని అప్పుడే గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి చెందుతాదని అన్నారు ప్రజలందరూ రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగంలో ఉన్న హక్కులు అమలు చేసుకోవడానికి మనమంతా కృషి చేయాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం



**బద్వేల్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం బద్వేలు పట్టణంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 76 వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ప్రజాసంఘాల ఆధ్వర్యాన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ దళిత నాయకులు ఒ.యస్.వి ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలుజరిగి 76 సంవత్సరాలు పూర్తికావస్తున్నా నేటికీ ప్రజలందరికీ మానవహక్కులు అమలు జరుగడంలేదు, పేద బడుగు బలహీన వర్గాలపై ఆధిపత్య వర్గాల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి, రాజ్యాంగం లోని మానవహక్కుల ఉల్లంఘన జరుగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం యధాతథంగా అమలు జరిగితేనే దేశ అభివృద్ధి జరుగుతుందని, రాజ్యాంగ బద్దంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చేయాలని, దేశంలో పెద్దఎత్తున మానవహక్కుల ఉల్లంఘన జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయకులు పిచ్చయ్య, కె.వి.పి.యస్ జకరయ్య,నాగిపోగు నారాయణ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఒ.సి సంఘ నాయకులు పాలేటి శ్రీనివాసులు రెడ్డి,ఆవాజ్ కమిటీ అధ్యక్షులు యస్.ఎ సత్తార్,సి.పి.ఐ బాలు, మాలమహానాడు నాయకులు మీసాల రవి,దళిత వేదిక నాయకులు ఓబయ్య,కేశవయ్య, యం.ఆర్.పి.యస్ యన్.ప్రసాద్, శౌరమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అరటి రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**– మాజీ ఎంపీ తలారి రంగయ్య.**

**రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాలు, మద్దతు ధర లేకపోవడం వంటి సమస్యలపై కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్ చేశారు.**



**అనంతపురం : నవంబర్ 26 ( ప్రజా జ్యోతి.)** అనంతపురం కలెక్టరేట్ లో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి,మాజీ మంత్రివర్యులు సాకే శైలజానాథ్, రైతులు, పార్టీ నాయకులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ, అరటి రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని ,అరటి పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,ప్రభుత్వం వారిని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అరటిని కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో రైతులు లబోది బోమంటున్నారని, కొందరు రైతులు పంటను రూపాయికే కిలో చొప్పున అమ్ముకోవాల్సి వస్తోందని, మరికొందరు పొలాల్లోనే వదిలేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి,మద్దతు ధర ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వము అందిస్తున్న పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**పోడూరు, నవంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు అందిస్తున్న పథకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని పోడూరు మండల తహసీల్దార్ మౌలానా ఫాజిల్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం రైతన్న – మీకోసం" కార్యక్రమంలో భాగముగా బుధవారం పోడూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామంలో రైతులను సందర్శించి కొంతమంది రైతు కుటుంబాలను రామాలయం వద్ద కలిసి అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ మద్దతు ధరనిస్తుందన్నారు.ఆధునిక యంత్రాలతో వ్యవసాయ పద్ధతులు వరితో పాటుగా రాగులు జొన్నలు వంటి ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచించారు. ఎరువులు వాడకం తగ్గించడం మరియు పాడిగల రైతులకు పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం అందించే పథకాలు మొదలగు విషయాలను వివరంగా రైతన్నలకు వివరించారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## జూడో క్రీడ యువత భవిష్యత్తుకు మార్గదర్శి ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెరర్



**ప్రజా జ్యోతి రిపోర్టర్ పామిడి..**ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ నిర్వహణలో కాకినాడలో సీనియర్ అంతర్ రాష్ట్ర జూడో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి...ఈ ప్రతిష్టాత్మక పోటీలలో అనంతపురం జిల్లా సీనియర్ జూడో క్రీడాకారులు విభిన్న వెయిట్ కేటగిరీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో మరొకసారి తమ ప్రతిభను చాటుకున్నారు... పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విజేతలు:::-60 కిలోలు: నరసింహ నాయక్ ౦ 1వ స్థానం.. -81 కిలోలు: గోవర్ధన్ ౦ 2వ స్థానం.. -78 కిలోలు: సాయి హర్షిత ౦ 1వ స్థానం.. -57 కిలోలు: ఎస్. వెన్నెల ౦ 2వ స్థానం.. వైష్ణవి ౦ 3వ స్థానం.. లీజీ కుమారి ౦ 3వ స్థానం.. అలాగే ఆంధ్రప్రదేశ్ ఒపెన్ ఓవర్‌ఆల్ ఛాంపియన్‌షిప్‌లో అనంతపురం జిల్లా 3వ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణం ఈ సందర్భంగా ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి గారు, జూడో అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మురళి గారు, జూడో ప్రెసిడెంట్ శ్రీధర్ గారు, జిల్లా జూడో అసోసియేషన్ సెక్రటరీ సాకే గోవిందు, ట్రెజరర్ విక్టర్ మరియు పుట్టపర్తి జిల్లా సెక్రటరీ భాస్కర్ నాయుడు క్రీడాకారులను అభినందిస్తూ, యువత జూడో వంటి క్రీడలలో మరింత ముందుకు రావాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఏఐసిసి పరిశీలకుడు





ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అలీ మేది

**కాకినాడ జిల్లా నవంబర్ 26(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ప్రత్తిపాడు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నేత, డిసిసి ఉపాధ్యక్షుడు, పిసిసి మెంబర్ ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు మరియు ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అలిమేది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన్ సృజన అభియాన్" కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు జిల్లా అధ్యక్షులు నియామకానికి సంబంధించి ఉత్సాహం గల కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావం గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి సమర్థత, నాయకత్వం కలిగిన వ్యక్తులను నియమించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో దేశంలో 2029 లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు గ్రామస్థాయి నుండి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్నికల్లో యువత పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మొయ్యేటి సూర్య ప్రకాష్, మండల అధ్యక్షుడు కొప్పన కోటేశ్వరరావు, ఓబిసి జిల్లా అధ్యక్షుడు కొల్లు వీర గణేష్, రౌతులపూడి, శంఖవరం మండలాల అధ్యక్షులు నాగం బుల్లి వెంకన్న దొర, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలు నిర్వీర్యం చేస్తున్న లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి




**బద్వేల్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను ఏకపక్షంగా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి లేబర్ కోడ్ ల అమలుకై ఇచ్చిన నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కో-కన్వీనర్ పి.సి కొండయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్ల వల్ల కార్మిక సంఘాలు సుదీర్ఘ పోరాటాల ద్వారా ఎంతగానో కష్టపడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు నిర్వీర్యమవుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు ఇప్పటివరకు కొంతమేరకు కార్మికుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ వచ్చాయని,అనేక పరిమితులు వున్నప్పటికీ, వేతనాలు, పనిగంటలు, సామాజిక భద్రత, పారిశ్రామిక భద్రత, తనిఖీ, సమిష్టి బేరసారాలు వంటి హక్కులు కొంతవరకు అమల్లో వుండేవని ప్రస్తుత చట్టాలను కార్మికులకు మరింత అనుకూలంగా మార్చడానికి బదులుగా, కార్మికుల హక్కులను నీరుగార్చే కొత్త లేబర్ కోడ్లు అమలు చేయడం దురదృష్టకరమన్నారు. కార్మికుల హక్కులు దీర్ఘకాలం నుండి వున్నాయని, అవన్నీ వారు పోరాడి సాధించుకున్నవేనని కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేయడం ద్వారా యజమానులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. పెట్టుబడిదారులను రక్షించడం కోసం కార్మికులకు భద్రత లేకుండా వుండేలా ఈ కోడ్లు రూపొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికవర్గం సమ్మె చేసే హక్కును లేకుండా చేయాలని, కార్మికులు చేసే ఏ కార్యక్రమం అయినా నేరపూరితం చేయాలని ఆ కోడ్లు చెబుతున్నాయని కార్మికులతో చర్చలు సంప్రదింపులు జరపకుండా కోడ్లను అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ప్రతిఘటించేందుకు, మరింత సమగ్రమైన రీతిలో కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలను నిర్మించడంలో భాగస్వామ్యం కావాలని అన్ని కార్మిక సంఘాలు,ప్రజాస్వామ్య శక్తులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఇ. ఓబులేసు,పి.శ్యామ్ ప్రవీణ్, పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా,డి.హరి,కె.శివ కుమార్, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష -కార్యదర్శులు ఎన్. సత్యరాజు,కె.నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ మండలంలో చెక్ డ్యాములు ఆక్రమించిన భూ అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్


**బద్వేల్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)**బద్వేల్ మండలంలోని సి. కొత్తపల్లి మరియు వనంపుల గ్రామపంచాయతీలో చెక్ డాములు పగలగొట్టి భూఆక్రమణ చేసిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ... బద్వేల్ మండలంలోని సి. కొత్తపల్లి రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 52 అదేవిధంగా వనంపుల గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 4 నందు గల చెక్ డ్యామ్ లను కబ్జా చేసిన భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సి కొత్తపల్లె రెవెన్యూ పొలంలో కొండ వాగు నుంచి వచ్చే నీటిని నిల్వ ఉంచి క్రింది పొలాలకు నీరు ఇవ్వడానికి ప్రభుత్వం వారు సర్వేనెంబర్ 52 లో చెక్ డ్యామ్ నిర్మించినారని, ఆ చెక్ డాం నుండి నీరు క్రింద పొలాలకు వచ్చి అటు వంకలో కలవాలి. అయితే చెక్ డాం కు పై నుండి నీరు వచ్చే కాలువ క్రింది కాలువ రెండు కూడా భూకబ్జాదారులు ఆక్రమించి ఆ వంకలను పూడ్చి చదును చేసి జామాయిల్ చెట్లు వేశారని, చెక్ డాం క్రింది భాగాన ఇక్కడ మొత్తం చదును చేసి కంచే ఏర్పాటు చేసుకున్నారని, అదేవిధంగా వనంపుల రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 4 జాతీయ రహదారి పక్కన ఉండటంతో కోట్ల విలువ చేసే భూమి కనుక అందులో వంకపొరంబోకు లో చెక్ డ్యామ్ నిర్మించడం జరిగింది. అయితే ఈ చెక్ డాం ఏకంగా మాయం చేసి ప్లాట్లు వేసుకుని కబ్జాదారులు అమ్ముకుంటున్నారు. దీనిపైన ఎటువంటి చర్యలు లేవు. జల వనరుల శాఖ అధికారులకు రెండు, మూడు దఫాలుగా చెక్ డాం పగలగొట్టారు ఆ చెక్ డాం పగలగొట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి. అని చెప్పిన కూడా అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. తక్షణమే ఈ రెండు చెక్డాములను బద్వేలు ఆర్డీవో గారు పరిశీలించి కబ్జాదారులపై చర్యలు తీసుకోని క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.




అదేవిధంగా చెక్ డాములు మాయం చేస్తున్న పట్టించుకోని ఇరిగేషన్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బద్వేల్ ఏరియా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శంకర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మునిరత్నం, భరత్ నాయకులు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల

**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక టీటీడీ కళ్యాణమండపం నందు ప్రొద్దుటూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ప్రొద్దుటూరు పట్టణ కమిటీ అధ్యక్షులుగా చల్లా రాజగోపాల్ యాదవ్ కి అలాగే పట్టణ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,తెదేపా ప్రొద్దుటూరు పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్,రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ హుస్సేన్,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి,రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు పేట చంద్రశేఖర్,నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి,టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి ,ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రుద్రవరం ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా వేడుకలు.



**రుద్రవరం నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంను ఆదర్శ పాఠశాల కళాశాల రుద్రవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ శిల్పి డా. బాబాసాహెబ్ డా. బీ.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు అధ్యక్షతన అందరూ కలిసి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపయ్య , లక్ష్మీ వెంకటరమణ గౌతమిని సోషల్ టీచర్ అందరూ, మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రసంగాలు, క్విజ్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ: "డా. బీ.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలు, అవకాశాలు కల్పించే బలమైన పునాది. విద్యార్థులు రాజ్యాంగ విలువలను తమ జీవితాలలో ఆచరించి దేశాభివృద్ధికి కృషి చేయాలి" అని తెలిపారు. అలాగే విద్యార్థులు మాక్ అసెంబ్లీ రూపంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించడం, చర్చించడం ద్వారా కార్యక్రమాన్ని మరింత సందేశాత్మకంగా మార్చారు అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ప్రదర్శనలో మెరుగైన ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్ రజిని, మరియు ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మునిసిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం



**బద్వేల్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పురపాలక కార్యాలయంలో మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకునే రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ గారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువల గురించి మాట్లాడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ లో మరియు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపిలేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.





**కుందిర్పి మండలం బీ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )** ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అపిలేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరాయుడు, ఉపాధ్యాయులు బొమ్మయ్య గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్.అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకోవాలని , రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన హక్కులు,ఆదేశిక సూత్రాలు, ఎన్నికల వ్యవస్థ, ఓటు హక్కు గురించి , ప్రభుత్వ వ్యవస్థ మొదలైన వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించి,రాజ్యాంగం అందించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరి , రాజ్యాంగ విలువలను కాపాడాలి అని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం రాజ్యాంగ పీఠిక సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అలాగే రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయుడు రాజా బహుమతులు అందించారు. కార్యక్రమం అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విరివిగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరి, సురేష్, లోకేష్, రాజా పాల్గొన్నారు.

## రాతన గ్రామంలో సచివాలయం పిహెచ్సి అకస్మితంగా తనిఖీ చేసిన ఆర్డిఓ భరత్ నాయక్





**ప్రజా జ్యోతితుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని రాతన సచివాలయాన్ని రాతన పిహెచ్సి సెంటర్ ను పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని. లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డిఓ వెంట ఎమ్మార్వో రవి, విఆర్ఓ నాగేంద్ర, ఏఎన్ఎం శ్రీదేవి ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# గుంతకల్లులో భారీ సంఖ్యలో రాజ్యాంగ దినోత్సవ అవగాహన ర్యాలీ



**గుంతకల్లు నవంబర్ 26 (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మెరుగైన పౌర సమాజ నిర్మాణం కోసం బుధవారం భారత రాజ్యాంగ అవగాహన వేదిక (బ్రేవ్) మహిళా విభాగం అధ్యక్షురా లు జింకల సరస్వతి ఆధ్వర్యం లో శ్రీ సాయి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థు లతో మస్తానయ్య దర్గా నుండి ప్రధాన రహదారి గుండా లేపాక్షి లాడ్జి వరకు కాపాడుకుందాం కాపాడుకుందాం - రాజ్యాంగా న్ని కాపాడుకుందాం, వర్ధిల్లాలి వర్ధిల్లాలి - రాజ్యాంగం వర్ధిల్లా లి. కాపాడుకుందాం కాపాడు కుందాం - ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం ,వర్ధిల్లాలి వర్ధిల్లాలి - ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అనే నినాదాలతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం చుట్టూ మానవహారా న్ని నిర్మించి అందులో భారత రాజ్యాంగ పీఠిక భారత ప్రజల మైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచ న భావ ప్రకటన విశ్వాసం ధర్మం ఆరాధనలో స్వాతంత్రా న్ని అంతస్తులోనూ అవకాశా ల్లోనూ సమానత్వాన్ని చేకూ ర్చడానికి వారందరిలో వ్యక్తి గౌరవాన్ని జాతీయ సమైక్య తను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వా న్ని పెంపొందించడానికి 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్తులో ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మే ము ఇచ్చుకుంటున్నాము. ను ప్రజల చేత పలికించడం జరి గింది.ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగం అవగాహనతోనే మెరుగైన పౌర సమాజం సాధ్యమనీ, రాజ్యాం గం పట్ల అవగాహన కలిగిన మెరుగైన సమాజ పౌరులు మాత్రమే తమ ఓటు హక్కు ద్వారా దేశం ప్రస్తుతం ఎదు ర్కొంటున్న నిరుద్యోగం, అవినీ తి,ఉగ్రవాదం, ప్రాంతీయత త్వం,కుల మతోన్మాదం వంటి సమస్యలను పరిష్కరించ గలిగే నాయకులను ఎన్నుకోవ డం జరుగుతుందనీ, రాజ్యాం గం పట్ల అవగాహనతో ప్రజలు ఆదిశగా ముందుకు సాగినప్పు డే దేశంఅభివృద్ధి చెందుతుం దనీ, అందుకోసం దేశ ప్రజలు ముందుకు వచ్చి రాజ్యాంగ పట్ల అవగాహన పెంపొందిం చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి మహిళ డిగ్రీ కళాశాల కరస్పాం డెంట్ ప్రభాకర్,భారత రాజ్యాంగ అవగాహన వేదిక ప్రతినిధులు రామకృష్ణ,జింకల వేణుగోపాల్, చంద్రశేఖర్, ప్రసాద్, రామాంజనేయులు, పెద్ద నాగరాజ్, నారాయణ, మహిళా విభాగ అధ్యక్షులు జింకల సరస్వతి,ప్రతినిధులు షాజది బేగం,సభావత్, సరస్వతి,రెడ్ డ్రాప్ రక్తదాతలు సంస్థ ఫౌండర్ రెహమాన్, మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి, న్యాక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ వాలంటీర్స్ ,ఎస్ కే పి డిగ్రీ కళాశాల వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ భారత రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయం నందు రాజ్యాంగ అవకాహన వేదిక మహిళా విభాగం అధ్యక్షురాలు జింకల సరస్వతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ వార్డ్ అడ్మిన్ నూర్ మహమ్మద్, భారత రాజ్యాంగ గ్రంథాన్ని పూలమాలవేసి ఆవిష్కరించడం జరిగింది. అనంతరం రాజ్యాంగం గొప్ప తనం గురించి వివరించారు. వీఆర్వో చంద్రశేఖర్,ఉమెన్ ప్రొటెక్షన్ సునీత, అంబేద్కర్ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# మాల మహానాడు జి చెన్నయ్య వర్గం ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మాల మహానాడు జి చెన్నయ్య వర్గం, జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ తోటి పౌలు, కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ ఆధ్వర్యంలో, నవభారత నిర్మాత భారతదేశం యావత్తు గర్వించదగ్గ ఏకైక నాయకుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, 1949, నవంబర్ 26వ తేదీన, రాజ్యాంగం ఆమోదించబడిన దినముగా, 76వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఆ మహానుభావునికి, పాలాభిషేకం చేస్తూ పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది,కడప జిల్లా ప్రొద్దుటూరు పాత బస్టాండ్, వద్ద అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలతో సత్కరించుకోవడం జరిగింది. కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగము, ఈ దేశంలో, అమలు అవుతుందా అంటే, కాదని చెప్పాలి, ఎందుకంటే రాజకీయ నాయకులు, రాజ్యాంగం మీద ప్రమాణం చేయుట వరకే, పరిమితమయ్యారు, తప్ప, కేంద్రంలో గాని రాష్ట్రంలో గాని, రాజ్యాంగం అమలు కావడం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు, స్వేచ్ఛ న్యాయం సమానత్వం, ఉందా! ఈ దేశంలో, ప్రతి భారతీయ పౌరుడు ఆలోచించాలి, ప్రతి ఒక్కరూ వ్యవస్థల పట్ల చట్టాల పట్ల అవగాహన కలిగి రాజ్యాంగం చదవాలి, ఈ దేశానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఏముందో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి, హిందువైనా ముస్లిం అయినా క్రిస్టియన్ అయినా, అందరూ కలిసి ఉండాలి, అప్పుడే ఈ దేశానికి నిజమైన రాజ్యాంగం అమలు అయినట్లు, అని తెలియజేస్తున్నామని కడప జిల్లా ఉపాధ్యక్షులు బేరీ అహరోన్, ప్రొద్దుటూరు తాలూకా, అధ్యక్షులు తిట్ల రాజా, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు జేష్ఠది మధు, బాబు జమ్మలమడుగు అధ్యక్షులు, రాజశేఖర్, ఖాజీపేట అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గం త్యాగాలను కాలగర్భంలో కలిపిన మోడీ

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజా సాహెబ్,**

**నూతన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులకు సంకెళ్లు**

**సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న,**




**ప్రజాజ్యోతి పత్తికొండ** నూతన కార్మిక చట్టాలైన నాలుగు లేబర్ కొడ్ లను నవంబర్ 21న అమలు చేసిన నల్ల చట్టాలను రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం సిఐటియు,ఏఐటియుసి, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాలుగు స్తంభాలు కూడలి నందు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్ అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజా సాహెబ్, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న, మాట్లాడుతూ భారతదేశ కార్మికవర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి.. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను ఈ నెల 21 నుంచి మోదీ ప్రభుత్వం అమలులోకి తెచ్చినదని. గతంలో కార్మికవర్గానికి రక్షణగా ఉన్న 29 చట్టాలు నేటి నాలుగు కార్మిక స్మృతులు(కోడ్స్) కాలగర్భంలో కలిసిపోయాయని. నూతన కోడ్స్ సంఘటిత, అసంఘటిత కార్మికులకు శ్రేయస్సు, సంక్షేమం, భద్రత చేకూర్చకపోగా ఆచరణలో అవి వారి పాలిట సంకెళ్లు అవుతాయని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంపద సృష్టికర్తలైన శ్రామికులను పెట్టుబడికి బానిసలుగా మార్చుతాయని ఆశ్రిత పెట్టుబడిదారులకు లాభాలు కురిపించటమే ప్రభుత్వ లక్ష్యం అని వారన్నారు. వ్యాపారులకు పెట్టుబడిదారులకు బడా కంపెనీ దారులకు ఈ కోడ్స్ ధ్యేయంగా సులభతరం అని ప్రభుత్వం ఉద్దేశం. అంటే పాత చట్టాలలో కార్మికులకు రక్షణగా ఉన్నవాటిని తొలగించడాన్ని కార్మికుల హక్కులు హరించడమేనని ఎవరికైనా సులభంగా అర్థమవుతుందని ఐదేళ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోదీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహ జ్వాలలకు భయపడి వెనుకడుగు వేసిందని కానీ, బిహార్ ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజార్టీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైందని వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్లనురద్దుచేసి 29 చట్టాలను అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు నెట్టికంటయ్య, సిపిఎం రైతు సంఘం నాయకులు కారప్ప, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జై, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు ఉరుకుందు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మంజు, రంగనాథ్, డివైఎఫ్ఐ నాయకులు దూదెకొండ కోడం దుగ్గెన్న, డి. అల్లిపిర, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు పెద్ద కాశన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న, భుజులు, ఎంపీటీసీ పెద్ద వీరన్న, ఏఐటీయూసీ నాయకులు కృష్ణ, గుండు భాష, మాదన్న రైతు సంఘం నాయకులు ఉమాపతి, ఎం. కారన్న, తదితరులు పాల్గొన్నారు,

## బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో అంకెం ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు:(నవంబర్ 26, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల ప్రకారం బూత్ బలోపేత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం చెర్వు కొమ్ముపాలెం గ్రామ పరిధిలోని బూత్ నంబర్ 58 నందు జరిగిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో 58 వ బూత్ నందు గత ఎన్నికల్లో తక్కువ మెజారిటీ రావడం పై విశ్లేషణ చేసి బూత్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు పాల్గొని,తదనంతరం 58 బూత్ లో సంక్షేమ పథకాల గురించి వివరించారు.

## కెజిబివి పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి వివరించిన - డిపిఓ నూర్జహాన్



**దువ్వూరు, నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలో పుల్లారెడ్డి పేట గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో డివిజనల్ పంచాయతీ అధికారి నూర్జహాన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన హక్కులు,విధులు గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వం పోటీలు నిర్వహించారు. ప్రోత్సాహకంగా బహుమతులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరి,ఈవోపీఆర్డి హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సత్యవాణి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి



**ఆళ్లగడ్డ నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** దేశవ్యాప్తంగా 76వ భారత రాజ్యాంగం దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా సరస్వతి విద్యాపీఠం కర్నూలు విభాగ్ కార్యదర్శి ఆర్ రాధాకృష్ణమూర్తి గారు ఎం రఘు రాములు ఆళ్లగడ్డ టౌన్ లోని నాలుగు రోడ్ల కూడలిక లో కోవెలకుంట్ల రోడ్డు వైపు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల అర్పించి అంబేద్కర్ జి అమర్ రహే భారత్ మాతాకీ జై హెూ భారత్ అంటూ నినాదాలతో దేశభక్తితో ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిషత్ కమిటీకి అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ గారు భారత రాజ్యాంగ ముసా దాయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ రూపకల్పన కు ఎన్నో దేశాలు లోని రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి మన ప్రజలకు ఉపయోగపడే విధంగా అవసరమయ్యే విషయాలను తీసుకొని దాదాపు రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులు ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా రూపొందించిన ఘనత అంబేద్కర్ గారికి తగ్గుతుంది ఈ రాజ్యాంగం 1949 నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ సభ ఆమోదించబడినది 1950 సంవత్సరం జనవరి 26 తేదీ న భారత రాజ్యాంగాన్ని అధికారికంగా భారతదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించబడింది భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అవగాహన పెంచుకోవడం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిది భారత రాజ్యాంగం మన దేశ స్వరూపాన్ని ఐక్యతకు సార్వభౌమాధికారానికి ప్రతీక రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులను అందించడమే కాకుండా బాధ్యతలు కూడా అందించింది అంబేద్కర్ గారి ఆశయాలు వారి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళము అవుతాం అని తెలియజేశారు.

## విశ్వనాథ్ ( బోల్ట్ ) హ్యాండ్ బాల్ పోటీలలో ప్రతిభ



**ఆళ్లగడ్డ నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ కు చెందిన డీ. ఎస్. ఎన్. విశ్వనాథ్ రాష్ట్రస్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో చిత్తూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించి చిత్తూరు జిల్లాను విజయపథంలో నడిపించి రెండవ స్థానాన్ని ( సిల్వర్ మెడల్ ) సాధించడం లో తన వంతు కృషి చేసిన విశ్వనాథ్ ను ఆర్ ఆర్ అకాడమీ నిర్వాహకులు శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు . ఎస్ వి ఎన్ హరి ప్రసాద్ రెడ్డి గారు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ప్రదర్శన చేసి ఉన్నత స్థానానికి చేరుకునే విధంగా సాధన చేయాలన్నారు కోచ్ సుబ్బరాయుడు ఆళ్లగడ్డలో క్రీడల శిక్షణలో అలుపెరుగని బాటసారిగా తన ప్రయాణాన్ని సాగిస్తూ ఎంతోమంది క్రీడాకారులను ఉన్నత శిఖరాలను సాధించే విధంగా మెరుగైన శిక్షణను అందిస్తున్నారు అని ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ పట్టణంలోని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపార

## అపిలేపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.





**కుందిర్పి మండలం బీ నవంబర్ 26 ( ప్రజా జ్యోతి )** ఈ రోజు కుందుర్పి మండలం పరిధిలో ని అపిలేపల్లి గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అపిలేపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరాయుడు, ఉపాధ్యాయులు బొమ్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్.అంబేద్కర్ని స్ఫూర్తిగా తీసుకోవాలని , రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన హక్కులు,ఆదేశిక సూత్రాలు,ఎన్నికల వ్యవస్థ, ఓటు హక్కు గురించి , ప్రభుత్వ వ్యవస్థ మొదలైన వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించి,రాజ్యాంగం అందించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరి , రాజ్యాంగ విలువలను కాపాడాలి అని విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం రాజ్యాంగ పీఠిక సామూహిక ప్రతిజ్ఞ చేశారు.అలాగే రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయుడు రాజా బహుమతులు అందించారు.కార్యక్రమం అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో విరివిగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరి, సురేష్, లోకేష్, రాజా పాల్గొన్నారు.

## వరి ధాన్యం లోడుతో కాలువలో బోల్తా పడ్డ డీసీఎం.. డ్రైవర్ కు గాయాలు



**రుద్రవరం నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** మండల పరిధిలోని గుట్టకొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ సమీపంలో వరి ధాన్యం తరలిస్తున్న డీసీఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గుట్టకొండ ప్రాంతం నుండి సుమారు 150 వరి ధాన్యం బస్తాల లోడుతో డీసీఎం వాహనం నంద్యాలకు బయలుదేరింది. మార్గమధ్యలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం దాటిన తర్వాత వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహన డ్రైవర్ కు గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.

## చెర్వు మాధవరంలో రైతన్న మీకోసం...

**అన్నదాతలకు అండగా నిలవడమే రైతన్న మీకోసం లక్ష్యం...**

**తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు..**




**జి.కొండూరు:(నవంబర్ 26, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండల పరిధిలోని చెరువు మాధవరం గ్రామంలో... బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు రీత్యా అలాగే మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనల మెరుకు రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, సెక్రెటరీ లంకా నాగేశ్వరరావు (నాని), ఉయ్యూరు నరసింహారావు ,పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని,ఈ కార్యక్రమం ప్రధానంగా ఏడు రోజుల పంచ సూత్రాల విధానంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నే తదితర నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సరే రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధులను రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్ లావణ్య,గ్రామ సర్పంచ్ బాణావతి రాము నాయక్,ఐటిడిపి కన్వీనర్ రేపని నాగరాజు , పార్టీ నాయకులు చొక్కం శ్రీనివాసరావు బాణావతి సక్రియ మరియు రైతు సోదరులు పగడాల వెంకటేశ్వరరావు, చొక్కా నాగేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో ముఖాముఖి కార్యక్రమం



**రుద్రవరం నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోనిచిన్న కంబలూరు గ్రామంలో ఇండియన్ మిల్క్ డే సందర్భంగా రైతులతో ముఖాముఖి కార్యక్రమంఏర్పాటు చేసినట్లు రుద్రవరం ప్రాంతీయ రాష్ట్ర విద్యాశాఖ ఇంచార్జి ఎడి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని మిల్క్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు పొందిన డాక్టర్ వర్గీస్ కురియన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది . అలాగే రైతులతో మాట్లాడారు పరిశుభ్రమైన పాల ఉత్పత్తి మరియు పాల అభివృద్ధిని పెంచుకోవడం ఎలా అనే అంశం గురించి రైతులలో అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో చిన్నకంబలూరు పశువైద్య సహాయకుడు ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య...



**నందిగామ:(నవంబర్ 26, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య... వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నే నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన అభివృద్ధి అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వేదాద్రి కంచెల ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పునరుద్ధరించాలని, ఏనుగుగడ్డ వాగుల కింద వీరులపాడు మండలం చెన్నారావుపాలెం, కంచికచర్ల మండలం గొట్టుముక్కల, పరిటాల గ్రామాల్లో బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు.అలాగే వరదల సమయంలో కంచికచర్ల మండలంలోని చెవిటికల్లు గ్రామం వద్ద ఐదు నుంచి ఆరు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న లక్ష్మయ్య వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాల్సిన అవసరాన్ని వివరించారు.అలాగే నియోజకవర్గ పర్యటనలో పి–ఫోర్ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి ఇప్పటికే హామీ ఇచ్చిన ఈ అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఇదే సమయంలో నియోజకవర్గంలోని పెసలు, మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా రైతుల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరారు.అలాగే చందర్లపాడు మండలంలో అడవి ఆవుల వల్ల వేల ఎకరాల పంటలు నష్టపోతున్నాయని, వాటిని నియంత్రించి పంటలను సంరక్షించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చి, అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## జూడో క్రీడ యువత భవిష్యత్తుకు మార్గదర్శి ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెరర్



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఆంధ్రప్రదేశ్ జూడో అసోసియేషన్ నిర్వహణలో కాకినాడలో సీనియర్ అంతర్ రాష్ట్ర జూడో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రతిష్టాత్మక పోటీలలో అనంతపురం జిల్లా సీనియర్ జూడో క్రీడాకారులు విభిన్న వెయిట్ కేటగిరీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో మరొకసారి తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విజేతలు: –60 కిలోలు: నరసింహ నాయక్ ు 1వ స్థానం –81 కిలోలు: గోవర్ధన్ ు 2వ స్థానం –78 కిలోలు: సాయి హర్షిత ు 1వ స్థానం –57 కిలోలు: ఎస్. వెన్నెల ు 2వ స్థానం వైష్ణవి ు 3వ స్థానం లీజీ కుమారి ు 3వ స్థానం అలాగే ఆంధ్రప్రదేశ్ ఒపెన్ ఓవర్ఆల్ ఛాంపియన్‌షిప్‌లో అనంతపురం జిల్లా 3వ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణం. ఈ సందర్భంగా ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి , జూడో అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మురళి జూడో ప్రెసిడెంట్ శ్రీధర్ జిల్లా జూడో అసోసియేషన్ సెక్రటరీ సాకే గోవిందు, ట్రెజరర్ విక్టర్ మరియు పుట్టపర్తి జిల్లా సెక్రటరీ భాస్కర్ నాయుడు క్రీడాకారులను అభినందిస్తూ, యువత జూడో వంటి క్రీడలలో మరింత ముందుకు రావాలని సూచించారు.

## పినపాక లో రైతన్న మీ కోసం...



**జి.కొండూరు:(నవంబర్ 26, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు రీత్యా.. .మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, పినపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడలు గాలి శ్రీనివాసరావు మరియు పార్టీ సినీయర్ నాయకులు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ....ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సరే రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధులను రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగిందని, వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు పంచ సూత్రాలను ప్రవేశ పెట్టడం జరిగింది, ఈ పంచ సూత్రాలపై అధికారులు రైతులకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు.

## పెట్రోల్ పంపును ఢీకొన్న ట్రాక్టర్.. భయంతో పరుగులు తీసిన సిబ్బంది



**రుద్రవరం నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** మండల పరిధిలోని నరసాపురం గ్రామంలోని ఓ పెట్రోల్ బంకులో బుధవారం పెను ప్రమాదం తృటిలో తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... డీజిల్ కోసం బంకుకు వచ్చిన ఓ ట్రాక్టర్ డ్రైవర్, డీజిల్ పోయించుకుని తిరిగి వెళ్లే క్రమంలో అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. సదరు వ్యక్తికి ఒక్కసారిగా రక్తపోటు (బీపీ) తగ్గడంతో అదుపుతప్పిన ట్రాక్టర్ నేరుగా వెళ్లి పెట్రోల్ పంపును ఢీకొట్టింది. ఊహించని ఈ సంఘటనతో బంకులో మంటలు చెలరేగుతాయేమోనని భయపడిన సిబ్బంది, అక్కడున్న వారు హాహాకారాలు చేస్తూ బయటకు పరుగులు తీశారు. అయితే దైవాదీనంగా ఎటువంటి అగ్ని ప్రమాదం జరగకపోవడంతో పెట్రోల్ బంకు యజమాని, సిబ్బంది, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## బద్వేల్ గోపవరం మున్సిపాలిటీలో నీ సమస్యలు పరిష్కరించాలని గారికి వినతి పత్రాన్ని అందజేసిన .నాయకులు



**గోపవరం నవంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సీ పాలిటీలో జనాబాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను వాహనాలను పెంచాలని సుందరయ్య నగర్.జ్యోతిబాసు కాలనీ.ఐలమ్మ కాలనీల్లో పేదల నివాసాలకు డోర్ నంబర్లు వేయాలని, వీధి కుక్కలను నిరోదించాలని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గారు బద్వేల్ మున్సిపల్ కార్యలయానికి వచ్చిన సందర్భంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. శివకుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమస్యల పరిష్కారంకు చొరవ చూపాలని ఆయనకు వివరించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ సిపిఎం కార్యదర్శి శ్రీనువాసులు ,జిల్లా కమిటీసభ్యుల ఛాందు బాషా, పట్టణ కమిటీసభ్యులు.చిన్ని .బాబు. శివ. కొండయ్య, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగం పట్ల చిత్తశుద్ధి ఉండాలి

**– మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఇమ్మానియేల్**



**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధి కలిగి ఉండాలని మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షుడు ఇమ్మానియేలు తెలిపారు. బుధవారం ప్రొద్దుటూరు పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పడి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం తరపున శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నీరు గారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పౌర హక్కుల సమావేశాలు నిర్వహించక పోవడం శోచనీయం అన్నారు . దేశ సమగ్రత కోసం బి ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమించి భారత రాజ్యాంగం రచించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు రామాజీ ఇమ్మానియేల్, మేకల ఓబులేసు, ఉల్లి కిరణ్, సంగటి పుల్లయ్య, అక్కి దాసరి రామారావు, ప్రణయ్, సుద్దపల్లి మురళీకృష్ణ, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**గోపవరం నవంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి ఆయనను జ్ఞాపకం చేసుకోవడం జరిగింది .ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ.. భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం, దేశం యొక్క ప్రజాస్వామ్య విలువలు, న్యాయం, సమానత్వం స్వేచ్ఛను గుర్తుచేసుకోవడం మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి రాజ్యాంగ రూపశిల్పుల సహకారాన్ని గుర్తించడం. నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించినందునకు ఈ రోజు మనమందరము రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది ఇది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. అందుకే దేశం మొత్తం రాజ్యాంగ దినోత్సవం జరుపు కుంటున్నారని ఆయన అన్నారు .ఈకార్యక్రమంలో దివ్యాంగుల పోరాట సమితి బద్వేల్ పట్టణ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు సహాయ కార్యదర్శి ముత్యాల రమణయ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.దాసరి సుధ




**బద్వేల్ నవంబర్ 26 (ప్రజాజ్యోతిన్యూస్)** బుధవారం నాడు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్ లో గల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా వైసీపీ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దేశాలలో కెల్ల మన భారత రాజ్యాంగం అతి పెద్ద రాజ్యాంగం అని ఈ రోజు దేశం లోని ప్రతి వ్యవస్థ మన రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటూ ఒక బలమైన వ్యవస్థ గా తయారు అయిందని తెలిపారు. మన అందరికీ మన రాజ్యాంగం అనేది ఒక దిక్సూచి లాంటిది అని కావున మనం అందరం మన రాజ్యాంగం పట్ల ఒక గౌరవం కలిగి రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజ గోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి,రాష్ట్ర బూత్ విభాగం ప్రధాన కార్యదర్శి యద్దా రెడ్డి,రాష్ట్ర మున్సిపల్ వింగ కారదర్శి కేశవ రెడ్డి,జిల్లా యస్.సి అధ్యక్షులు వెంకటేశ్వర్లు,డి. ఎల్.డి.ఏ ఛైర్మన్ మాధవ రెడ్డి,నియోజకవర్గ యస్.సి సెల్ అధ్యకులు పుల్లయ్య,కౌన్సిలర్లు చెన్నయ్య , వరలక్ష్మి, నాయకులు రమణా రెడ్డి, సాంబ శివ రెడ్డి,దాసరి శ్రీను, చెంద్రాయుడు, నారాయణ,తిరుపాల్ ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## మూతబడిన టేకూరుపేట ఎస్సీ బాలుర ప్రభుత్వ వసతి గృహాన్ని కొనసాగించాలి

**– ఏఐఎస్ఎ**

**జిల్లా వ్యాప్తంగా మూసివేసిన వసతిగృహాలుతెరవాలి**

**ఏఐఎస్ఎ జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్**



**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** బద్వేల్ నియోజక వర్గంలో ఉన్నటువంటి టేకూరుపేట ఎస్సీ బాలుర హాస్టల్ ను అక్కడ ఉన్నటువంటి వార్డెన్ అసమర్థత వల్ల స్ట్రెంతు లేరనే నెపంతో హాస్టల్ మూసి వేయడం జరిగింది .అయితే ప్రభుత్వ బిల్డింగ్ అయినటువంటి ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో అక్కడ ఉన్న విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా దాన్ని మళ్ళీ కొనసాగించాలని చెప్పి ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ కడప జిల్లా కన్వీనర్ గా మేము డిమాండ్ చేస్తున్నాం. అయితే ఈ సందర్భంగా కడప జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డిడి సరస్వతిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సమస్యను డిడి కి వివరించగా వెంటనే స్పందించి నేను ముందే అధికారులకు, ఉన్నత అధికారులకు తెలపడం జరిగింది. అయితే అక్కడ పై అధికారుల నుంచి మేము కూడా ఆర్డర్ కోసం వెయిట్ చేస్తున్నాం. పై అధికారులు స్పందించి ఉత్తర్వులు జారీ చేస్తే ఆ హాస్టల్ ను పునరుద్ధరిస్తామని తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ జిల్లా నాయకులు పి. ప్రసాదు వినయ్ మరియు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్న పామిడి సాకే ఓబులేసు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పామిడి సాకే ఓబులేసు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న జరుపుకుంటారు, ఇది భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తుచేస్తుంది. దీని ప్రాముఖ్యత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేయడం, పౌరులలో రాజ్యాంగం పట్ల అవగాహన పెంచడం మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి రాజ్యాంగ నిర్మాతలకు గౌరవం ఇవ్వడం అన్నారు. రాజ్యాంగం ప్రభుత్వం ఏర్పడే విధానాన్ని, ప్రజలపై దాని అధికారాలను, మరియు ప్రజల హక్కులను నిర్దేశిస్తుందన్నారు. ప్రజాస్వామ్యానికి పునాది 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం ఒక చారిత్రక మైలురాయన్నారు. ఈ రోజు భారతదేశాన్ని ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మార్చే ప్రక్రియకు పునాది వేసిందన్నారు. ఈ దినోత్సవం రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను, దాని విలువలను ప్రజలకు తెలియజేయడానికి మరియు రాజ్యాంగ నిబంధనలపై అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడిందన్నారు. రాజ్యాంగ రూపకర్త అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి వారి కృషిని గుర్తించి, గౌరవించే రోజు




ఇదన్నారు. రాజ్యాంగం ప్రభుత్వ అధికారాలను నిర్దేశిస్తుందన్నారు. ప్రభుత్వం ఎలా ఏర్పడాలో వివరిస్తుందన్నారు. పౌరుల హక్కులకు పరిమితులను నిర్దేశిస్తుందన్నారు. రాజ్యాంగ దినోత్సవం దేశం యొక్క ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి సహాయపడుతుందన్నారు. ఈ రోజు పౌరులందరూ తమ రాజ్యాంగ విధులను నెరవేర్చాలని గుర్తుచేస్తుందన్నారు, ఇది బలమైన ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు. "సంవిధాన్ దివస్" మరియు "జాతీయ న్యాయ దినోత్సవం": ఈ రోజును "సంవిధాన్ దివస్" అని కూడా పిలుస్తారు. దీనిని ముందుగా "జాతీయ న్యాయ దినోత్సవం"




అని కూడా పిలిచేవారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నేతలు, ఆయా పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

**నవంబర్ 26 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత పద్ధతిలో ఉన్న కార్మిక చట్టాలను అమలు చేయాలి. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారము 26వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలి. ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత బ్రిటిష్ కాలంలో ఎంతోమంది కార్మికులు ప్రాణాలర్పించి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడలుగా విభజించి వాటిని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఈరోజు కార్మికులందరూ ఆందోళన బాట పట్టారు. కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఎక్కడా! బ్రతికి బట్ట కట్టలేదని అన్నారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారము ప్రతి కార్మికులకు ప్రభుత్వంతో ముడిపడి పనిచేస్తున్న వారికి 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని చెబుతున్నా వాటిని అమలు చేసే పరిస్థితిలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు లేవని అన్నారు. ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి పెట్టుబడిదారులకు అనుకూలంగా పనిచేస్తుంది. వారికి అనుకూలంగా రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు టిడిపి జనసేన వైసిపి మూడు పార్టీలు బిజెపి తానా అంటే తందానా అని మద్దతు తెలుపుతున్నాయి. పార్లమెంటులో ఏ బిల్లు పెట్టినా వాటికి ఓటు వేస్తున్నారు. వైసిపి బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడితే ఎక్కడ జైలుకు పంపుతారో అని భయం! టిడిపి జనసేన బిజెపిని వ్యతిరేకిస్తే అధికారంలో ఉండలేమని భయపడి ఓట్లు వేసిన ప్రజలకు కార్మికులకు ద్రోహం




చేస్తున్నాయి. కావున మీరు చేస్తున్న మోసాలను కార్మికులు వారి ప్రభుత్వాలను ఇంటికి సాగనంపాలని, కార్మికుల కోసం పేదల కోసం పనిచేసే పార్టీలను అధికారంలోకి తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అధ్యక్షులు చంటి ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు గంగాధర్, శివ,జాషువా, భాస్కర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, సర్వేశ్వరి, సిపిఎం పట్టణ సభ్యుడు బాబు,వెంకటసుబ్బమ్మ,విజయ కుమారి, సిపిఎం సుందరయ్య నగర్ ఏరియా కార్యదర్శి శేఖర్ మెడికల్ లెఫ్ట్ యూనియన్ కార్యదర్శి రామలింగారెడ్డి నరసింహారెడ్డి అంగన్వాడీ యూనియన్ లీడర్లు గీత సువార్త రాజి నాగవేణి మున్సిపల్ యూనియన్ నాయకులు గురమ్మ, రమాదేవి, ప్రమీలమ్మ, శాంతి, అన్నపూర్ణ మోహన్, జాకోబ్ తదితరులు లేబర్ కార్డు రద్దు చేయాలని ఆందోళనలో పాల్గొనడం జరిగింది.

# ములగపూడిలో ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమం

ముఖ్యఅతిధిగా హాజరైన రాజ్యసభ ఎంపీ సానా సతీష్

**కాకినాడ జిల్లా నవంబర్ 26( ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రైతన్నా మీకోసం ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమం రౌతులపూడి మండలం ములగపూడిలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి లబ్ధిదారులతో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన అనంతరం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం లక్ష్యాలు,ప్రయోజనాలను రైతులకు వివరించారు. ప్రభుత్వం ప్రతి ఏడాది రైతులకు




20,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ, విత్తనాలు, ఎరువులు సమయానికి కొనుగోలు చేసుకునేలా చేయడంతో పాటు, ఆర్థిక భారంతగ్గేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ, రాష్ట్ర ఖాదీ బోర్డు, విలేజ్ ఇండస్ట్రీస్ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి,రాష్ట్ర తూర్పు




కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణస్వామి,ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,మండల పార్టీ ప్రెసిడెంట్ తమరాల సత్యనారాయణ కూటమి నాయకులు బొద్దిరెడ్డి గోపి, గాబు సుభాష్,తలపంటి బుజ్జి,పసగడుగుల రమణ,లెక్కల రాము, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గవిరెడ్డి గురునాధ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం హక్కుల తో పాటు బాధ్యతలు కూడా కల్పించింది:

ఐకాస నాయకులు

**ఆళ్లగడ్డ నవంబర్ 26 ప్రజా జ్యోతి న్యూస్** బుధవారం దేశవ్యాప్తంగా 76వ భారత రాజ్యాంగం దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని మాదాల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జాతీయ నాయకుడు పెనెమ్ సుధాకర్ ఆళ్లగడ్డ టౌన్ లోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల అర్పించి అంబేద్కర్ జి అమర్ రహే భారత్ మాతాకీ జై హెూ భారత్ అంటూ నినాదాలతో దేశభక్తితో ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిషత్ కమిటీకి అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ గారు భారత రాజ్యాంగ ముసా దాయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ రూపకల్పన కు ఎన్నో దేశాల లోని రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి మన ప్రజలకు ఉపయోగపడే విధంగా అవసరమయ్యే విషయాలను తీసుకొని దాదాపు రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులు ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా రూపొందించిన ఘనత అంబేద్కర్ గారికి తగ్గుతుందనీ అన్నారు. ఈ రాజ్యాంగం 1949 నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ సభ ఆమోదించబడినది 1950 సంవత్సరం జనవరి 26 తేదీ న భారత రాజ్యాంగాన్ని అధికారికంగా భారతదేశం సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ



అవతరించబడింది భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అవగాహన పెంచుకోవడం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిది భారత రాజ్యాంగం మన దేశ స్వరూపాన్ని ఐక్యతకు సార్వభౌమాధికారానికి ప్రతీకనీ రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులను అందించడమే కాకుండా బాధ్యతలు కూడా అందించిందనీ తెలిపారు. అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరిస్తూ వారి అడుగుజాడల్లో మనం నడిచినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వాళ్ళము అవుతామన్నారు. అలాగే ఆళ్లగడ్డ పట్టణంలోని అపస్మా డివిజన్ అధ్యక్షుడు అమీర్ భాష కూడా అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు.. అలాగే రాష్ట్ర మాల మహానాడు ఇమ్మానియేల్ వర్గం నంద్యాల జిల్లా ఇన్చార్జి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు చక్రవర్తి సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అర్పించి ఘన నివాళులర్పించారు. అలాగే జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాలు భాష సభ్యులతో కలిసి అంబేద్కర్ కు ఘన నివాళులర్పించి భారత రాజ్యాంగం కులమతాలకు అతీతంగా అన్ని కులాల వారికి అన్ని మతాల వారికి సమాన హక్కులు కల్పించేలా ఎవరికీ ఇబ్బంది కలగకుండా ప్రతి అంశాన్ని సున్నితంగా పరిశీలించి లిఖించిన డాక్టర్ అంబేద్కర్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హక్కుల సంఘాల నాయకులు న్యాయవాది వలి, మైనారిటీ నాయకుడు హుసేన్ భాష,టిడ్కో సమస్యల సాధన సమితి నాయకుడు బాజాన్, టైగర్ షాషా వలి ,కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాన్ వెస్లీ మరియు బీరువాళ్ళ భాషా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర కోకో టోర్నమెంట్లో నాలుగో స్థానం సాధించిన తుగ్గలి కోకో విద్యార్థులు




**ప్రజా జ్యోతి తుగ్గలి** మద్దికేరలో సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవ సందర్భంగా అంతర్రాష్ట్ర కోకో టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో తుగ్గలి క్రీడాకారులు అద్భుతంగా ఆడి 5000, ఫోర్త్ ప్లేస్ విజయం సాధించడం జరిగింది. క్రీడాకారులకు గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు, ప్రధానోపాధ్యాయులు అగస్టీన్, అభినందించారని వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్ తెలిపారు. క్రీడాకారులు ధను, మోటో,అనిల్, లక్కీ, హరి, శివ, సాయి, పవన్ పవన్, రామ్మోహన్, విజయ్, మహేంద్ర, రంజిత్, అరుణ్, రంగా, భాష,మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం మారెళ్ళ గ్రామంలో పత్తికొండ శాసనసభ్యులు శ్రీ కెఈ శ్యాం కుమార్ గారి ఆదేశాల మేరకు మారెళ్ళ గ్రామంలో నిర్వహించడం జరిగింది గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నదాత సుఖీభవ అదేవిధంగా పంటలు ఏ విధంగా పండించాలి పంటలు పండించడానికి ఖర్చు తగ్గించడానికి రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులురైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విధివిధానాలను పంటలు మార్పిడి గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎడవల్లి తిమ్మప్పగ్రామ , అగ్రికల్చర్ ఎంపీఈఓ అనిల్ నాయుడు,, మారెళ్ళ గ్రామం కమిటీ అధ్యక్షులు మొర్రి బలరాముడు,మాజీ ఎంపీటీసీ ఈ.వెంకట రాముడు దేవరిటీ వెంకట రాముడు సున్నపు సూరి గ్రామ రైతు సోదరులు మారెళ్ళ గ్రామ కమిటీ గ్రామ నాయకులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు

## పొందూరు లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పొందూరు మార్కెట్ కమిటీ ఆవరణములో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పొందూరు స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి, డాక్టర్ ఎం సునీల్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త రాజకీయవేత్త మరియు సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనం కోసం కొనియాడారు. భారత రాజ్యాంగ దినోత్సవం అంటే" సంవిధాన్ దివస్" అని తెలియజేశారు. భారతదేశంలోని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పట్నాన రాజారావు, ఉపాధ్యాయులు రేగిడి గవర్రాజు,పొందూరు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కొంచాడ రమణ మూర్తి, వైసిపి పొందూరు మండల పార్టీ అధ్యక్షులు,జోలీ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన త్రాగునీటితోనే ఆరోగ్యం

- ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీరు అందించే దిశగా అలకివి మినరల్ వాటర్ ప్లాంట్ చర్యలు
- మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం తండ్యాం పంచాయతీ పరిధిలో బోట్లపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అలకివి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ప్రారంభించారు. ఈయనతో పాటు ఈ కార్యక్రమానికి జిల్లా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ రాజా పాల్గొని ఫిల్లింగ్ ఎక్విపెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించడమే ఈ ప్లాంట్ వ్యవస్థాపకులు మేకా కిరణ్ చంద్ ముఖ్య



ఉద్దేశ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణం కలుషిత నీరేనని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం ఇంటింటికీ త్రాగునీటి కొలాయిల ద్వారా స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ వ్యవస్థాపకులు మేకా కిరణ్ చంద్,రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి,మండల ఉపాధ్యక్షులు బాడాన శేష గిరి , సువ్వారి మధు,యూనియన్ బ్యాంక్ మేనేజర్ ,కూటమి నాయకులు , కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా స్పెషల్ స్టోరీ







**నవంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి):** రైతుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తున్న అన్నదాత సుఖీభవ.. పిఎం కిసాన్ నిధులు జిల్లాలో 1,95,866 మంది రైతులకు రూ. 130.20 కోట్లు జమ ఇచ్చిన హామీ మేరకు మూడు విడతల్లో ఏడాదికి రూ.20వేలు రెండువిడతల్లో రూ.14వేలు జమ చేసిన ప్రభుత్వం నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు నెల్లూరు జిల్లాలో రబీ సీజన్ పనులు మొదలైన సమయంలో, ప్రభుత్వం జమ చేసిన పెట్టుబడ సాయం రైతులకు పెద్ద ఊరటనిచ్చింది. ఆరుగాలం శ్రమించే అన్నదాతలకు చేయూతనందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ.. పిఎం కిసాన్ పథకం రైతులకు వరంగా నిలిచింది. ఏడాదికి మూడు విడతల్లో మొత్తం రూ.20వేలు పెట్టుబడిసాయం అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగానే ఇప్పటికే రెండో విడతతో కలిపి రైతుల ఖాతాల్లో రూ.14వేలు జమ కావడంతో వారిలో ఆనందం వెల్లివిరుస్తోంది.వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే పెట్టుబడిసాయంగా రాష్ట్రప్రభుత్వం రూ.5వేలు, కేంద్రప్రభుత్వం పిఎం కిసాన్ ద్వారా రూ.2వేలు మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ చేయడం వారికి ఎంతో ఉపయోగపడుతుంది. జిల్లాలో 1,95,866 మంది రైతులకు రూ. 130.20 కోట్లు జమ జిల్లావ్యాప్తం 1,95,866 మంది రైతులకు రూ. 130.20 కోట్లు నగదును అన్నదాత సుఖీభవ..పిఎం కిసాన్ రెండో విడత చెల్లింపులను రైతుల ఖాతాలకు నేరుగా ప్రభుత్వం జమచేసింది. ఉదయగిరి నియోజకవర్గంలో 45275 మంది లబ్ధిదారులకు రూ. 30.18 కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గంలో 34223 మందికి రూ. 22.95 కోట్లు, కావలి నియోజకవర్గంలో 18305 మందికి రూ. 11.93 కోట్లు, కోవూరు నియోజకవర్గంలో 16938 మందికి రూ. 10.94 కోట్లు, సర్వేపల్లి నియోజకవర్గంలో 27958 మందికి రూ. 18.59 కోట్లు, నెల్లూరు నియోజకవర్గంలో 5299 మందికి రూ. 3.48 కోట్లు, వెంకటగిరి నియోజకవర్గంలో 16015 మందికి రూ. 10.64 కోట్లు, కందుకూరు నియోజకవర్గంలో 31853 మందికి రూ. 21.46 కోట్లు రైతుల మేర రైతులకు లబ్ధి చేకూరింది. రైతుల అభిప్రాయాలు వ్యవసాయఖర్చులకు ఉపయోగపడుతున్నాయిఎ ఎస్కె జిలానీ బాషా, రైతు, కొడవలూరు ఈ ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే ప్రభుత్వం అన్నదాతసుఖీభవ డబ్బులు జమ చేయడం వల్ల మా వ్యవసాయఖర్చులకు ఎంతో ఉపయోగపడ్డాయి. గతంలో ప్రతిసారి పెట్టుబడిసాయం కోసం కొంత ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు ప్రభుత్వం పూర్తి ఉచితంగా పెట్టుబడిసాయంగా డబ్బులు అందించడం చాలా ఆనందంగా ఉంది. అలాగే వర్షాలు పుష్కలంగా కురిసి సోమశిల, కండలేరు జలాశయాల నుంచి నీటిని విడుదల చేయడంతో సాగునీటి ఇబ్బందులు కూడా లేవు. అన్నదాతలందరి తరపున ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గతం కంటే అధికంగా డబ్బులు జమ చేయడం సంతోషంగా ఉంది అంతటి పెంచల నారాయణ, మరుపూరు గతంలో ఏడాదికి కేవలం 13500 మాత్రమే ఇచ్చేవారు. ఇప్పుడు రూ.20వేలు ఇస్తామని చెప్పి, చెప్పిన మాట ప్రకారం రెండు విడతల్లో రూ.14వేలు ప్రభుత్వం నా బ్యాంకు అకౌంట్‌లో జమచేసింది. చాలా సంతోషంగా ఉంది. నాకు 2.25 సెంట్ల పొలంలో వరిసాగుకు వరినారుమళ్లు, ఎరువులు కొనుగోలు చేశాను. గత ఏడాది 7వేలు, ఈసారి 7వేలు జమచేసిన రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అర్హులందరికి అన్నదాత సుఖీభవ..పిఎం కిసాన్ : కలెక్టర్ హిమాన్షు శుక్లజిల్లాలో అర్హులందరికీ పారదర్శకంగా అన్నదాత సుఖీభవ..పిఎం కిసాన్ నిధులను జమ చేశాం. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అర్హుల వివరాలు సేకరించి బ్యాంకు ఖాతాలకు నగదు జమచేశాం. ఇంకా అర్హత కలిగి ఉండి ఎవరికైనా నగదు జమకాకపోతే సమీపంలోని సచివాలయాలను, రైతుసేవా కేంద్రాలను తగిన ఆధారాలతో సంప్రదించాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల సూచించారు.

# బాపట్ల కలెక్టరేట్లో భారత రాజ్యాంగ దినోత్సవం

**బాపట్ల, నవంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జాతీయ ఐక్యత, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని విద్యార్థులు, ప్రజల్లోనూ పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. విద్యార్థులు, సభికులతో భారత రాజ్యాంగ పీఠిక ను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.అభివృద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకమని కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలతోనే ప్రజలు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని వివరించారు. ప్రజలు సంతోషం, స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే అతిపెద్ద రాజ్యాంగం కలిగిఉన్న భిన్నమైనది మన భారతదేశం అని వివరించారు. స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. రాజశేఖర్ అనే విద్యార్థి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించడానికి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో కర్ణాటక రాష్ట్రంలో జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ కు నేను ఎంపికయ్యానని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. సామాజిక స్పృహ, అవగాహన కలిగి ఉండాలన్నారు. తోటి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.రాజ్యాంగం విలువలను గుర్తించి పాటించడం శుభ పరిణామమని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. విద్యార్థులంతా దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. స్వాతంత్ర్యం రాగానే దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు.వికసిత్త భారత్ దిశగా అడుగులు వేస్తోందని చెరుకుపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థిని శ్రావణ ప్రియ తెలిపారు. సుస్థిరాభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ శరవేగంతో పయనిస్తోందన్నారు. మేకింగ్ ఇండియా లక్ష్యంతో ప్రజాస్వామ్యంలో పాలకులు పనిచేస్తున్నారని వివరించారు. బయోటెక్నాలజీ, సాంకేతిక రంగం, పారిశ్రామిక రంగాలలో అనేక మైలురాళ్లను సాధిస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సుపరిపాలన అందిస్తూ మంచి పాలనను పాలకులు అందిస్తున్నారని తెలిపారు.రాజ్యాంగం ఏర్పడిన తర్వాత ప్రజలకు అన్ని హక్కులు లభించాయని చిన్నగంజాం మండలం పడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని తుషార చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



రచించిన రాజ్యాంగాన్ని తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆమోదించిన విషయాలను వివరించారు. అనంతరం మాక్ పార్లమెంట్ కు ఎంపికైన 10 మంది విద్యార్థులను పతకాలు, అవార్డులతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రస్థాయిలో మాక్ పార్లమెంట్ కు ఎంపికై అమరావతికి వెళ్లిన వారిలో పి సహస్ర, ఎన్ వెంకట సూర్య మణికంఠ, కె ధనుష్, పి మోనిష్ జోయల్, జె భాగ్యశ్రీ, ఏ రాజశేఖర్, కె జెఫన్య ఉన్నారు. అలాగే జిల్లా స్థాయిలో ఎంపిక అవార్డు పొందిన వారిలో టి కళ్యాణి, ఎం ఏబేజు, జె లీలా శ్రీ లక్ష్మి, షేక్ చాందిని, షేక్ సమీరా, జి అక్షయ, టీ చంద్రహాసిని, ఎన్ యాస్మిన్, కె గీతిక మాధురి లు ఎంపికయ్యారని డి ఈ ఓ పురుషోత్తం తెలిపారు.

# రైతన్న సేవలో అన్నదాత -సుఖీభవ

## పీఎం- కిసాన్ ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి ,నవంబర్ 26 ,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. ముందుగా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం నాయకులు కైగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూల మాలలు వేశారు. అనంతరం గ్రామంలోని రైతులతో ముఖాముఖి గా మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం తోలిన 24 నెలలో గంటలలో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ధాన్యం మిల్లులకు తరలించే విషయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక సౌధానికి మూల స్థంభం వ్యవసాయ రంగమే వ్యవసాయం, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య రంగాలు రాష్ట్ర జి ఎస్ డి పి లో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తోందన్నారు. స్వర్ణాంధ్ర 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించి 2047 నాటికి రూ. 308 కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, ప్రజల తలసరి ఆదాయం రూ.55 లక్షలుగా చేయాలని మన కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందులో భాగంగా మన రాష్ట్రం వ్యవసాయం, అనుబంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 15 శాతం వృద్ధిరేటు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. రానున్న 5 సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు, ఈ క్రింది 5 విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నాం. నీటి భద్రత రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నాం. సమర్ధ నీటి నిర్వహణతో అన్ని ప్రాజెక్టులు నింపుతామన్నారు. నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకుంటూ రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్ళీ డిమాండ్ వచ్చిందన్నారు. చిరు ధాన్యాల సాగు మరింత పెంచి ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్దఎత్తున అవలంబించాలన్నారు. సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతులకు తిరుగుండదని అందుకే అగ్రి టెక్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతీ రైతుకు ఏపి ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో 'యూనిక్ ఐడి'ల నమోదుతో ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తూ డ్రిప్, స్ప్రింక్లర్ ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40-50% వరకు పెంచి రైతు



ఉత్పాదకతను పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆధునిక టెక్నాలజీ వాడుకతో రైతులకు యంత్రాలు సరఫరా కిసాన్ డ్రోన్ సేవలు అందించడం, పంటల విస్తీర్ణం తెలుసుకోడానికి, పంటల ఆరోగ్య స్థితి అంచనా వెయ్యడానికి శాటిలైట్ టెక్నాలజీ కూడా వాడడం జరుగుతుందని ఎమ్మెల్యే ముప్పిడి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు రైతులు గ్రామ ప్రజలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి

### మనివాళి మనుగడకు మొక్కల జీవనాధారం



**రాయచోటి నవంబర్ 26 ప్రజా జ్యోతి** వాతావరణ కాలుష్యంతో మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో మొక్కలు విరివిగా పెంచడమే ఆధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని వందపడకల ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్,అభివృద్ధి కమిటీ సభ్యులు,లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ షేక్ మహమ్మద్ పిలుపునిచ్చారు.రాయచోటి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 30 మొక్కలు పైగా ఆసుపత్రి వైద్యులు డా కోటేశ్వరి, డా.శివ, స్టాఫ్ నర్సులు,సిబ్బంది తో పాటు అభివృద్ధి కమిటీ సభ్యులు మహమ్మద్,లక్ష్మీదేవి,బుజ్జిబాబు లతో కలిసి సూపరిటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ మొక్కులు నాటారు.కాలుష్య నివారణ చెందాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటితే కాలుష్యాన్ని దూరం చేయడంతో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు సంయుక్త కార్యాచరణ ఎంతో ముఖ్యం


### 25 శాతం రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి

### జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్



**బాపట్ల నవంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు సంబంధిత శాఖలన్నీ సంయుక్తంగా పని చేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నామ్ హైవే, జాతీయ రహదారులు 16, 216, 167ప్రతినిధులు, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఆర్ అండ్ బి అధికారులు, చీరాల, బాపట్ల, రేపల్లె డీఎస్పీలు, సంబంధిత పోలీస్ అధికారులతో రోడ్డు ప్రమాదాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గత మూడు సంవత్సరాల రోడ్డు ప్రమాదాల గణాంకాలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్స్‌ను పీపీటీ ద్వారా ప్రదర్శించారు. ప్రమాదాలకు కారణాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ గారు విపులంగా చర్చించారు. ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి, అక్కడ హెచ్చరిక బోర్డులు ప్రత్యక్షంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో లైటింగ్ సదుపాయం లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. బాటసారులు రహదారులు దాటే ప్రదేశాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, పాఠశాలలు మరియు కళాశాలల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. ప్రధాన రహదారులను కలుస్తున్న అప్రోచ్ రోడ్ల నుండి వాహనాలు వేగంగా రావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. టోల్ ప్లాజాల వద్ద హైవే, ఆర్టీవో, పోలీస్ శాఖలు కలిసి వాహన తనిఖీలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత కీలకమని గుర్తుచేస్తూ, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై, అధిక వేగం వల్ల కలిగే అనర్థాలపై, వాహనాలను సరైన విధంగా క్రాస్ చేయడం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరగడానికి పాఠశాలలు, కళాశాలల్లో పోలీసులు, ఆర్టీవో అధికారులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే వాహన చోదకులకు అలసట కారణంగా రాత్రి సమయంలో ప్రమాదాలు అధికంగా సంభవిస్తున్నాయని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. దీనిని నివారించేందుకు ప్రతి రోజు అర్ధరాత్రి నుండి వేకువజాము వరకు జాతీయ రహదారులపై ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. డ్రైవర్లకు చల్లని నీరు అందించి ముఖం కడుక్కోవాలని సూచించడం, కొద్దిసేపు విశ్రాంతి తీసుకునేలా చేయడం ద్వారా నిద్రమత్తు వదిలి ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, ఆర్టీవో, హైవే అధికారులు కలిసి సంయుక్త కార్యాచరణ రూపొందించి దానిని సమర్థవంతంగా అమలు చేస్తే రాబోయే నెలల్లో జిల్లాలో 25 శాతం మేర రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమనే నమ్మకాన్ని జిల్లా ఎస్పీ వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కే. పరంధామ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ డి. ప్రసాద్ రావు, రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, జాతీయ రహదారి 16, 216, 167ల అధికారులు, సంబంధిత సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# చవ్వాకుల వారి వివాహ వేడుకలల్లో పాల్గొన్న మండిపల్లి హరితమ్మ



**రాయచోటి నవంబర్ 26 ప్రజా జ్యోతి** రాయచోటి రూరల్ చెన్నముక్కపల్లె గ్రామం వాస్తవ్యుల చవ్వాకుల వెంకట రమణ ఆహ్వానం మేరకు రాజధాని కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి మండిపల్లి హరితమ్మ ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com